7th ANNIVERSARY CELEBRATIONS

# విశ్వంవాయిస్


అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY



DOWNLOAD APP

విశ్వంవాయిస్



DOWNLOAD

విశ్వంవాయిస్ మొబైల్ యాప్

ముఖ్య విశేషాలు:

* దేశంలోని 26 ప్రముఖ పట్టణాల వార్తా విశేషాలు
* జ్యోతిష్య సంబంధ వివరాలు మరియు షాపింగ్
* బ్రేకింగ్ న్యూస్ అలర్ట్
* వార్తలు, బిజినెస్, సినిమాలు, క్రీడలు, లైఫ్ స్టైల్,
* ఇ-మెయిల్ , ట్విట్టర్, ఫేస్ బుక్ ద్వారా షేర్ చేసుకునే సౌకర్యం

www.viswamvoice.com/download



SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 316 | అమలాపురం | ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ | శుక్రవారం | 5 | జూలై | 2024 | పేజీల : 12 | వెల : 2/-


## మోడీ 3.0 లో
# కొత్తదనం లేదా ?



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** కేంద్రంలో ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ఈసారి ఎలా పాలిస్తారు ఏమి చేయబోతున్నారు అన్న దాని మీద అంతా చూస్తున్నారు. అయితే కొత్త లోక్ సభలో మోడీ స్పీచ్ విన్న తరువాత కొత్తదనం ఏమీ లేదని **మిగతా 2లో..**

## రాహుల్ స్పీచ్
# నెక్స్ట్ లెవెల్



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** కాంగ్రెస్ అగ్ర నేత, లోక్ సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 18వ లోక్ సభ తొలి సమావేశాల్లోనే అదరగొట్టేశారు **మిగతా 2లో..**

## రాజధానికై మరింత
# కష్టపడాలి !



*పని రాక్షసుడిగా పేరు తెచ్చుకున్న ఏపీ సీఎం చంద్రబాబు.. ఇప్పటికే 18 గంటల పాటు పనిచేస్తున్నారనే విషయం తెలిసిందే. ఆయనతో పోటీ పడేందుకు పొరుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా.. లైన్‌లో ఉ న్నారు. అయితే.. తాజాగా ఈ పనిగంటలు కూడా చంద్రబాబుకు సరిపోయేలా లేవని తెలుస్తోంది. ఎందు కంటే.. రాజధాని అమరావతి ఉన్న దుస్థితిని చూశాక.. మహానగరాన్ని నిర్మించేందుకు గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసాన్ని అడ్డుకుని లైన్‌లో పెట్టేందుకు చంద్రబాబు మరింత కష్టపడాల్సి ఉంది. ప్రస్తుతం ఏపీ సర్కారు ప్రధాన ప్రాతిపదిక.. ప్రధాన విషయం.. అమరావతి రాజధాని. వచ్చే నాలుగేళ్లలో దీనికి మరింత విస్తృత రూపం కల్పించాల్సిన అవసరం ఉంది. అంతేకాదు.. పెట్టుబడులు కూడా తీసు కురావాల్సి ఉంది.*

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** గతంలో స్థలాలు కేటాయించిన సంస్థలు వెళ్లిపోయాయి. గతంలో పెట్టుబడులు పెడతామన్న సంస్థలు పరారయ్యేలా గత ప్రభుత్వం వ్యవహరించింది. ఈ నేపథ్యంలో గత తప్పులు సరిచేయడమే కాదు.. ఆయా సంస్థలను ఆహ్వానించాలి. అయితే.. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు జరగడం.. 2019లో వచ్చిన ప్రభుత్వం అప్పటి సర్కారు చేపట్టిన ప్రాజెక్టులను నిలిపివేసిన దరిమిలా.. అంతర్జాతీయ సంస్థలు తిరిగి ఏపీలో అడుగు పెట్టేందుకు ఆలోచన చేస్తాయి. వచ్చేందుకు తటపటాయిస్తాయి. వాస్తవానికి చంద్రబాబు హైదరాబాద్ శివారులో రింగ్ రోడ్డును తలపెట్టినప్పుడు.. ప్రైవేటు సంస్థకు ఇచ్చారు. దీనిని వైఎస్ కొనసాగించారు. ఫలితంగా నిర్మాణ రంగ కంపెనీలు.. వచ్చాయి. చేశాయి. కానీ, ఏపీలో అలా జరగలేదు. బాబు సర్కారు తీసుకున్న ప్రతినిర్ణయాన్నీ జగన్ బుట్టదాఖలు చేశారు. కాంట్రాక్టు సంస్థలు వెళ్లిపోయేలా చేశారు. ఇదే ఇప్పుడు చంద్రబాబుకు పని పెంచేసింది. మళ్లీ వారందిరినీ ఆహ్వానించాలి. వారిలో నమ్మకం కలిగించాలి. అంతేకాదు.. వచ్చేనాలుగేళ్లలో ఎవరూ అమరావతిని కదలించలేరన్న విధంగా ఆయన దూకుడు నిర్ణయాలు తీసుకోవాలి. నిధులు తీసుకురావాలి.. సో.. ఇవన్నీ చూసుకుంటే.. చంద్రబాబు ఇప్పుడు చేస్తున్న 18 గంటల పని సరిపోయేలా లేదు. మరో రెండు గంటలపాటు పెంచుకోవాల్సిందేనని అంటున్నారు పరిశీలకులు.

**బాబు ముందు పెద్ద టాస్క్!**

ఇక, రైల్వేజోన్.. పోలవరం నిధుల ఊసులేకుండానే నిర్మలమ్మ తన బడ్జెట్‌ను లాగించేశారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు ప్రవేశ పెట్టనున్న బడ్జెట్లో మెజారిటీ నిధులను చంద్రబాబు రాబట్టుకోవాల్సి ఉంది. టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు ముందు భారీ టాస్క్ ఉంది. ఇప్పుడు కనుక ఆయన ఏమాత్రం ఏమరు పాటుగా ఉన్నా.. మొహమాటానికి పోయినా.. ఇబ్బందులు తప్పవు. తొలి విడతలోనే సాధ్యమైనని నిధులు రాబట్టుకునేలా ఆయన కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం కనిపిస్తోంది. తాజాగా చంద్రబాబు ఢిల్లీ వెళ్లారు. ప్రధాని మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లను ఆయన కలుస్తారు. అయితే.. ఈ సందర్భంగా.. విరివిగా నిధులు కోరాల్సిన అవసరం ఉంది. మరో 20 రోజుల్లోనే కేంద్రం బడ్జెట్ ప్రవేశ పెట్టనుంది. ఇప్పటికే ప్రతిపాదనలు రెడీ అయ్యారు. ఈ నేపథ్యంలో పోలవరం, అమరావతి, విశాఖ జోన్.. సహా ఇతర అవసరాలకు కూడా కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేయించుకోవాల్సిన అవసరం **మిగతా 2లో..**

# ఖైరతాబాద్ పైనే 'కమలం' కన్ను




**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలంగాణలో శాసనసభ ఎన్నికల్లో ఎనిమిది స్థానాలు గెలుచుకున్న బీజేపీ పార్టీ లోక్ సభ ఎన్నికల్లోనూ ఎనిమిది స్థానాలు గెలుచుకుని పాత స్థానాలను రెట్టింపు చేసుకున్నది. అయితే లోక్ సభ ఎన్నికలకు ముందు, తర్వాత బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన పలువురు ఎమ్మెల్యేలను వదిలేసి కేవలం ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మీద శాసనసభ స్పీకర్ కు ఫిర్యాదు చేసింది. పార్టీ మారిన నేపథ్యంలో దానం నాగేందర్ మీద అనర్హత వేటు వేయాలన్నది బీజేపీ డిమాండ్. ఖైరతాబాద్ శాసనసభ స్థానం నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన దానం **మిగతా 2లో..**

## వైసీపీ కార్యాలయాల కూల్చివేతలపై
# హైకోర్టు ఆదేశాలు!




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రంలో అత్యంత విలువైన ప్రాంతాల్లో భారీ ఎత్తున వైసీపీ పార్టీ కార్యాలయాలను నిర్మిస్తోందని అధికార కూటమి నేతలు ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో భూముల రేట్లు కోట్ల రూపాయలు పలుకుతున్న చోట.. ప్రభుత్వ భూములను అతి తక్కువ లీజుకే దక్కించుకుని ప్యాలెస్ లను తలపించే పార్టీ కార్యాలయాలకు శ్రీకారం చుట్టిందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో అనుమతులు లేవనే కారణంతో గుంటూరు జిల్లా తాడేపల్లిలోని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయాన్ని కొద్ది రోజులు క్రితం అధికారులు బుల్డోజర్లతో కూల్చివేశారు. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా వైసీపీ అనుమతులు లేకుండానే పార్టీ కార్యాలయాలను నిర్మిస్తుందనే ఆరోపణలతో వాటిని కూల్చివేయడానికి అధికారులు సిద్ధమయ్యారు. దీంతో వైసీపీ నేతలు **మిగతా 2లో..**

## నెల్లూరు జైలుకు జగన్..
# చంద్రబాబుపై నిప్పులు!



**నెల్లూరు, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల సందర్భంగా పల్నాడు జిల్లా మాచర్లలో ఒక పోలింగ్ కేంద్రంలో వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంలను పగులకొట్టిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా వైరల్ అయిన సంగతి తెలిసిందే. అలాగే దీన్ని అడ్డుకోబోయిన టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావుపై పిన్నెల్లి అనుచరులు దాడి చేశారు. అలాగే ఒక మహిళను చంపుతానని **మిగతా 2లో..**

# మోడీతో చంద్రబాబు భేటీ !



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఇటు ఏపీలో, అటు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న సంగతి తెలిసిందే. అదీగాక కేంద్రంలో ఎన్డీఏ సర్కార్ ఏర్పడడంలో టీడీపీ అధినేత చంద్రబాబు కీలక పాత్ర వహించారు. ఈ క్రమంలోనే చంద్రబాబుకు ప్రధాని మోడీ ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నారు. దీంతో, ఏపీకి మంచి రోజులు వచ్చాయని, రాష్ట్రానికి నిధులు తేవడంలో చంద్రబాబు సఫలమవుతారని ప్రజలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ప్రధాని మోడీతో సీఎం చంద్రబాబు ఢిల్లీలో భేటీ అయ్యారు. రాష్ట్రానికి ఆర్థిక సాయంతో పాటు అమరావతి రాజధాని నిర్మాణాలకు నిధులు, పోలవరంతో పాటు పలు అంశాలపై ప్రధానితో చర్చించారు. అంతకుముందు చంద్రబాబు కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో చంద్రబాబు అరగంట పాటు ముచ్చటించారు. చంద్రబాబుతోపాటు ఏపీకి చెందిన **మిగతా 2లో..**

## అన్విత గ్రూప్ రూ.2,000 కోట్ల
# భారీ గృహ సముదాయ ప్రాజెక్టు

### హైదరాబాద్ సమీపంలోని కొల్లూరు వద్ద 'ఇవానా' ప్రాజెక్టు

*12.9 ఎకరాల విస్తీర్ణంలో రెండు దశల్లో 1,850 యూనిట్ల నిర్మాణం*

*15 అంతస్తుల్లో 2 టవర్లు, 36 అంతస్తుల్లో 4 టవర్ల ఏర్పాటు*

*మీడియాతో అన్విత గ్రూప్ సీఎండీ అచ్యుతరావు బొప్పన*







**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** రియల్టీ రంగంలో ఉన్న అన్విత గ్రూప్ రూ.2,000 కోట్ల విలువైన భారీ ప్రాజెక్టు చేపట్టింది. ఇవానా పేరుతో హైదరాబాద్ సమీపంలోని కొల్లూరు వద్ద భారీ గృహ నిర్మాణ ప్రాజెక్టును నిర్మిస్తోంది. 12.9 ఎకరాల్లో రెండు దశల్లో 1,850 ఫ్లాట్లను ఏర్పాటు చేస్తోంది. మొదటి దశలో భాగంగా 3.5 ఎకరాల విస్తీర్ణంలో 15 అంతస్తుల్లో 2 టవర్లలో 450 ఫ్లాట్ల నిర్మాణం పూర్తి కావస్తోంది. వీటిని 2024 డిసెంబర్‌లోగా కొనుగోలుదార్లకు అప్పగిస్తారు. ఇక రెండవ దశలో 9.25 ఎకరాల్లో 36 అంతస్తుల్లో 4 టవర్లను నిర్మించనుంది. ఇందులో భాగంగా 1,400 ఫ్లాట్లను 2027లో కస్టమర్లకు అందజేస్తామని అన్విత గ్రూప్ సీఎండీ అచ్యుతరావు బొప్పన గురువారమిక్కడ మీడియాకు తెలిపారు. ప్రారంభ ఆఫర్ కింద చదరపు అడుగు రూ.6,500లకు విక్రయిస్తున్నట్టు వెల్లడించారు. నిర్మాణ వ్యయం తొలి దశ ప్రాజెక్టుకు రూ.380 కోట్లు, రెండవ దశకు రూ.1,600 కోట్లకుపైగా అవుతుందని అంచనాగా చెప్పారు. 1 నుంచి 34వ అంతస్తు వరకు 1,360–2,580 చదరపు అడుగుల విస్తీర్ణంలో 2–3 పడక గదులను నిర్మిస్తారు. 35–36 అంతస్తుల్లో స్కై విల్లాలు 4 బెడ్రూంలతో 2,900–5,070 చదరపు అడుగుల విస్తీర్ణంలో విలాసవంతంగా రానున్నాయి. కారు పార్కింగ్ స్థలం సైతం మొదట్లోనే రిజిస్ట్రేషన్‌సహా అప్పగిస్తారు. ఇవానా మొదటి దశలో 8 లక్షలు, రెండవ దశలో 28 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణాలు ఉంటాయని కంపెనీ డైరెక్టర్ అనూప్ బొప్పన చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని గుడివాడ సమీపంలోని పెదపాలపర్రుకు చెందిన బొప్పన అచ్యుతరావు సివిల్ ఇంజనీర్. ఎల్అండ్‌టీలో పనిచేసిన **మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)

## కొత్తదనం లేదా ?

తేలిపోయింది అని అంటున్నారు. కొత్త ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ ఏంటో కూడా ఎవరికీ తెలియడం లేదని పెదవి విరుస్తున్నారు. మోడీ గత రెండు సార్లూ పూర్తి స్థాయి మెజారిటీతో ప్రభుత్వాన్ని నడిపారు. ఆయన అత్యంత శక్తిమంతుడిగా నిలిచారు. కానీ ఈసారి చూస్తే అలాంటి వాతావరణం ఎక్కడా కనిపించలేదు. 18వ లోక్ సభలో చూస్తే విపక్ష శిబిరంలో పూర్తి ఆత్మ విశ్వాసం తొణికిసలాడితే అధికార పక్షం మాత్రం ఆత్మ రక్షణలో పడినట్లుగా సన్నివేశాలు కనిపించాయి. మూడోసారి ప్రధాని అయ్యాక మోడీ లోక్ సభలో పూర్తిగా ఇబ్బందులను ఎదుర్కొన్నారు. అది ఆయనకు కొత్త అనుభవం గానే ఉంది. మోడీ తన మొత్తం రాజకీయ జీవితంలో ఇలాంటి పరిస్థితి బహుశా ఎదుర్కొని ఉండరని అంటున్నారు. ఆయన పదమూడేళ్ళ పాటు గుజరాత్ సీఎం గా పనిచేసినా అక్కడ నామమాత్రం ప్రతిపక్షమే ఉంది. అంతే కాదు రెండు సార్లు కేంద్రంలో ప్రధానిగా ఉన్నా ప్రతిపక్షం పెద్దగా బలం లేకుండా ఉంది. అలాంటిది ఫస్ట్ టైం విపక్షం ఎంత బలంగా ఉందో ఆయన చూస్తున్నారు. దాని వల్ల అధికార పక్షం ఎలాంటి ఇబ్బందులను ఫేస్ చేయాల్సి ఉంటుందో కూడా చూస్తున్నారు అని అంటున్నారు. పదేళ్ళుగా పార్లమెంట్ లో ఏకపక్షంగానే అంతా సాగింది. బిజినెస్ అంతా వన్ సైడెడ్ గా జరిగిపోయింది. ఒక రకంగా చెప్పాలీ అంటే బుల్డోజ్ చేస్తూ మోడీ ప్రభుత్వం ముందుకు సాగిపోయింది అన్న చర్చ సాగింది. ఆనాడు విపక్షం ఏమి అడిగినా పెద్దగా పట్టింపు లేదు. కానీ ఇపుడు బలంగా విపక్షం ఉంది. వారు ఏమి అడిగినా కూడా అధికార పక్షం నుంచి కచ్చితంగా బదులు ఇవ్వాల్సి ఉంటుంది. అంతకు ముందు అయితే ప్రధాని తన ప్రసంగం చేసి వెళ్ళిపోయేవారు ఇపుడు అలా కుదరదు అని సభలోనే ఉండి విపక్షాలు సంధించే ప్రశ్నలకు జవాబులు చెప్పి తీరాలని అంటున్నారు. ఇక రాహుల్ గాంధీ పూర్తి మెచ్యూరిటీతో చేస్తున్న ప్రసంగాలు అధికార బీజేపీని ఇబ్బందిలోకి నెడుతున్నాయి. మోడీ టీం రాహుల్ గాంధీ దెబ్బకు బెంబేలెత్తిపోతోంది అని అంటున్నారు. ఇక రాహుల్ గాంధీ హిందూత్వను కించపరుస్తున్నారు అని ఎంతలా ట్విస్ట్ ఇచ్చినా పార్లమెంట్ లో రాహుల్ ప్రసంగం తాలూకా వీడియోలు చూస్తే మాత్రం హిందూత్వ మీద రాహుల్ అలా ఏమీ అనలేదు అని తెలుస్తోంది. ఇక రాహుల్ స్పీచ్ కి రిప్లై ఇచ్చేందుకు మోడీ చేసిన ప్రసంగంలో సైతం అవే పాత కథలు వినిపించారు అని అంటున్నారు. పాత డైలాగులు వల్లించారు అని విశ్లేషణలు వస్తున్నాయి. అలాగే యూత్ కి కనెక్ట్ అయ్యే విధంగా రాహుల్ ప్రసంగం ఉంటే మోడీ ప్రసంగం పూర్తి రొటీన్ గా ఉండి యూత్ కి ఏ మాత్రం కనెక్ట్ అయ్యేలా లేదు అని విమర్శలు వస్తున్నాయి.

ఈ దేశంలో కాంగ్రెసేతర ప్రధాని మూడవసారి పగ్గాలు పట్టడం ఒక రికార్డు. పదేళ్ళు పూర్తి కాలం అధికారంలో ఉన్న మోడీకి దేశం మీద పూర్తి అవగాహన ఉంది. తమ ప్రభుత్వం గత రెండు పర్యాయాలు ఏమి చేసింది ఏమి చేయలేకపోయింది ఇంకా ఏమి చేయాలన్నది సమగ్రమైన అజెండాను దేశం ముందు ఆవిష్కరించడంలో మోడీ వైఫల్యం చెందారు అని అంటున్నారు. రానున్న అయిదేళ్ళ పాటు తమ ప్రభుత్వం ఈ దేశానికి ఏమి చేస్తుంది అన్నది మోడీ వివరించి ఉంటే బాగుండేది. అలా కాకుండా ఆయన చేసిన రాజకీయ ప్రసంగం చూసిన వారు మాత్రం రొటీన్ అంటున్నారు. ఇంతకంటే ఎన్డీయే ప్రభుత్వం నుంచి కొత్తగా ఆశించలేమా అన్న చర్చ వస్తోంది. ఈ దేశం ముందు అనేక సవాళు ళ ఉన్నాయి.అలాగే నిరుద్యోగం పెద్ద భూతంగా ఉంది. ధరల పెరుగుదల ద్రవ్యోల్బనం వంటివి ఉన్నాయి. ఆర్థిక వ్యవస్థ వృద్ధి అని చెబుతున్నా దాని ప్రయోజనాలు దేశంలో నూటికి ఎనభై శాతం ప్రజలకు దక్కడం లేదు. ఈ నేపథ్యంలో 2024 నుంచి 2029 మధ్యకాలంలో తాము చేసేది ఏమిటి అన్నది మోడీ చెప్పాల్సి ఉంది. అయితే పార్లమెంట్ లో విలువైన సమయం అంతా విపక్షం మీద విమర్శలు చేయడానికే ఉపయోగించారు అని విమర్శలు ఉన్నాయి.

## రాహుల్ స్పీచ్ నెక్స్ట్ లెవెల్

అన్న టాక్ వినిపిస్తోంది. ఏకంగా ఆయన గంటా నలభై నిముషలు గుక్కతిప్పుకోకుండా సుదీర్ఘ ప్రసంగం చేశారు. గత పదేళ్ళుగా మోడీ ప్రభుత్వం చేసిన నిర్వాకాలను అన్నింటినీ అన్నీ ఆయన పార్లమెంట్ సాక్షిగా ఎండగట్టారు. రాహుల్ స్పీచ్ ని చాలా సార్లు మోడీ షాలు కూడా అడ్డుకునే ప్రసంగం చేశారు అంటే ఆయన వాగ్దాటి ఆ దూకుడు ఏ రేంజిలో ఉందో అర్థం అవుతుంది అంటున్నారు. ఇక గత పదేళ్ళుగా చూస్తే మోడీ ముందు ధైర్యంగా మాట్లాడే నాయకుడు అయితే ఎవరూ లేరనే చెప్పాలి. అలా పార్లమెంట్ లోపలా బయటా సాగిపోయింది. ఎందుకంటే మోడీ చేతిలో డబుల్ ఇంజన్ గా చెప్పుకునే ఈడీ సీబీఐ ఉన్నాయని చెప్పుకుని భయపడుతూండేవారు. చాలా మంది రాజకీయ నాయకులు ఎందుకొచ్చిన తంటా అని సైడ్ అయిపోయేవారు. ఇక కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీని దేశమంతా పప్పు అని అంటూ వచ్చింది. దాని వెనక బీజేపీ కూడా ఉందని అంటారు. బీజేపీ సెటైర్లు వేస్తూ రాహుల్ ని జనం దృష్టిలో ఏమీ కాకుండా చేశారు అని అంటారు. అయితే అదే పప్పు కాస్తా ఇపుడు ఒప్పు అయింది. అంతే కాదు నిప్పు కణికగా మారి అధికార బీజేపీని విమర్శలతో కడిగిపారేస్తున్న వైనాన్ని కూడా దేశమంతా చూస్తున్నారు. తాజా రాహుల్ గాంధీ స్పీచ్ చూసిన ఆయన మెచ్యూరిటీ లెవెల్స్ చూసినా దేశానికి నెక్ట్స్ లెవెల్ అపోజిషన్ లీడర్ దొరికారు అని అంటున్నారు. లోక్ సభలో వంద నిముషాలకు పైగా రాహుల్ గాంధీ మోడీ ప్రభుత్వాన్ని తూర్పారా పట్టడమే కాకుండా ఒక స్థాయిలో చెడుగుడు ఆడుకున్నారు అని అంటున్నారు. ఒక విధంగా రాహుల్ గాంధీ స్పీచ్ తరువాత ఆయన మీద దేశం ఏర్పరచుకున్న పాత అభిప్రాయాలు పోయాయి. ఆయనను దేశానికి ఆశాకిరణంగా చూస్తున్నారు. హిందూత్వ మీద రాహుల్ ఇచ్చిన డెఫినిషన్ కూడా బాగుంది అని అంటున్నారు. హిందూత్వని కేవలం బీజేపీ ఆరెస్సెస్ మోడీ మాత్రమే గుత్తకు తీసుకోలేదని రాహుల్ చెప్పిన విధానం బాగుంది. హిందూత్వ అంటే ఏమిటో కూడా రాహుల్ దేశానికి ఇచ్చిన సందేశం కూడా చర్చకు దారి తీస్తోంది. అయితే మోడీ దానిని ట్విస్ట్ చేసి హిందూత్వ మీద రాహుల్ దాడి అని కొత్త ఆరోపణలు చేయడమూ అంతా చూస్తున్న నేపథ్యం ఉంది. హిందూత్వను రాహుల్ గాంధీ అవమానించారు అని చెప్పినా దేశంలో పెద్దగా స్పందన లేదు. ఎవరూ నమ్మడం లేదు అంటే రాహుల్ చెప్పిందేంటో వారికి బాగానే అర్థం అయింది అని అంటున్నారు. ఇక లోక్ సభలో మోడీ ఇచ్చిన రిప్లై కూడా రాహుల్ గాంధీకి కౌంటర్ తప్ప మూడవ సారి గెలిచిన ప్రధానిగా దేశానికి ఇచ్చిన సందేశం కొత్తగా ఏమీ లేదు అని అంటున్నారు. రాహుల్ గాంధీవి పిల్ల చేష్టలు అని ఆయన చిన్న పిల్లోడు అని మోడీ వేసిన సెటైర్లు కూడా జనాలకు కనెక్ట్ కావడం లేదు. ఒక విధంగా చెప్పాలంటే 2014లో అయితే ఇవి బాగా జనాల్లోకి వెళ్ళేవి. కానీ ఇపుడు 2024 అంతా అన్నీ అర్థం చేసుకుంటున్న నేపథ్యం ఉంది. పైపెచ్చు బీజేపీ గ్రాఫ్ తగ్గుతోంది. రాహుల్ ఇమేజ్ పెరుగుతోంది. రాహుల్ గాంధీ దేశమంతా భారత్ జోడో యాత్రలు చేసి తనను తాను రుజువు చేసుకున్నారు. ఆయన మాట నడక నడత అన్నీ పూర్తిగా మారిపోయాయి. రాహుల్ గాంధె పరిపక్వత సాధించిన నేతగా జాతి ముందు కనిపిస్తున్నారు. ఆయన ఫ్యూచర్ పీఎం గా కూడా చాలా మంది భావిస్తున్న నేపథ్యం ఉంది. ఈసారి లోక్ సభలోనే ఇండియా కూటమి ఎన్డీయే కూటమి దరిదాపుల్లోకి వచ్చేసింది. అలా పూర్తి ఆత్మవిశ్వాసంతో తొణికిసలాడుతున్న నేపథ్యం విపక్షానికి ఉంటే అధికార పక్షం ఆత్మ రక్షణలో పడుతోంది అని అంటున్నారు. దీంతో పాటు దేశంలో మారిన ప్రజల మూడ్ కూడా విపక్ష నేత రాహుల్ ప్రసంగానికి ఆకర్షితులు కావడానికి దారి తీస్తోంది అని అంటున్నారు. ఈ సమయంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం జన రంజకమైన పాలన చేసి ప్రజలను మెప్పించడమే ఆప్షన్ గా ఉంది తప్ప విపక్షాల మీద ప్రత్యేకించి రాహుల్ గాంధీ మీద విమర్శల దాడి చేసుకుంటూ పోతే ఉపయోగం లేదని అంటున్నారు. పైగా అంతకంతకు రాహుల్ గ్రాఫ్ పెంచేదిగానే అది ఉంటుందని అంటున్నారు.

## రాజధానికై మరింత కష్టపడాలి !

చంద్రబాబుపై పడింది. గతంలో జగన్ కూడా.. బడ్జెట్ ప్రతిపాదనలకు ముందు ఢిల్లీకి వెళ్లినా.. ప్రయోజనం దక్కలేదు. చిత్రంగా గత బడ్జెట్లో అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.1000 కేటాయించారు. ఇది జగన్ సర్కారును నవ్వుల పాలు చేసింది. ఇక, రైల్వేజోన్.. పోలవరం నిధుల ఊసులేకుండానే నిర్మలమ్మ తన బడ్జెట్‌ను లాగించేశారు. ఈ నేప థ్యంలో ఇప్పుడు ప్రవేశ పెట్టనున్న బడ్జెట్లో మెజారిటీ నిధులను చంద్రబాబు రాబట్టుకోవాల్సి ఉంది. ఈ విషయంలో కొంత లౌక్యం కూడా ప్రదర్శించాల్సి ఉంది. కేవలం అప్పులు.. ప్రతిపాదనలకే పరిమితం కాకుండా.. రాజకీయంగా కూడా.. ఏపీలో ఉన్నది ఎన్డీయే ప్రభుత్వమేనని కేంద్రానికి గుర్తు చేయాలి. తద్వారా.. వారి నుంచి భూరి నిధులు తెచ్చుకునేందుకు అవకాశం ఉంది. ఇప్పుడే ఎందుకు? ప్రస్తుతం ప్రవేశ పెడుతున్న బడ్జెట్లోనే ఏపీకి న్యాయం జరగాలి. ఎందుకంటే..దీనికి రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి.. కేంద్రం ఇప్పుడు జోష్ మీదుంది. బాబు మద్దతుతో తాము అధికారంలోకి వచ్చామన్న కృతజ్ఞతా భావం చూపించే అవకాశం ఇప్పుడే ఉంటుంది. వచ్చే ఏడాదికి మిత్రులు ఎలా మారుతారో చెప్పలేని పరిస్థితి ఉంది. సో.. ఇది మంచి అవకాశం. రెండు.. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక.. కేంద్రం నుంచి నిధులు భారీగా తెచ్చారన్న భావన కూడా ప్రజల్లో కలిగించాలి. దీంతో ప్రజల్లో బాబుపై మరింత ధ్రుఢ విశ్వాసం పెరుగుతుంది. అందుకే చంద్రబాబు తన సర్వ శక్తులూ ఒడ్డాల్సిన తరుణం ఇదే!

## ఖైరతాబాద్ పైనే 'కమలం' కన్ను

నాగేందర్ 67368 ఓట్లు సాధించి కాంగ్రెస్ అభ్యర్థి విజయారెడ్డిపై 22010 ఓట్ల మెజారిటీతో విజయం సాదించాడు. అయితే శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడం, కాంగ్రెస్ కు అధికారం దక్కిన నేపథ్యంలో వెంటనే కాంగ్రెస్ కండువా కప్పుకున్నాడు. లోక్ సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి కిషన్ రెడ్డి చేతిలో 49 వేల ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యాడు. అయితే ఇప్పటి వరకు ఆరు మంది బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరితే బీజేపీ ఒక్క దానం మీదనే ఎందుకు ఫిర్యాదు చేసింది అని ఆరాతీస్తే ఒక ఇంట్రెస్టింగ్ పాయింట్ వెలుగులోకి వచ్చింది. శాసనసభ ఎన్నికల్లో దానం నాగేందర్ కు 67,368 ఓట్లు వచ్చాయి. బీజేపీ అప్పుడు 38094 ఓట్లు సాధించి మూడో స్థానంతో సరిపెట్టుకుంది. అయితే లోక్ సభ ఎన్నికల్లో ఇక్కడ బీజేపీకి 73,663 ఓట్లు రావడం విశేషం. అందుకే దానం నాగేందర్ మీద అనర్హత వేటు పడితే ఇక్కడ జరిగే ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించవచ్చు అన్నది బీజేపీ ఆలోచన. బీఆర్ఎస్ ఫిర్యాదుకు అదనంగా ఈ విషయంలో బీజేపీ పిటిషన్ దాఖలు చేయడం గమనార్హం. అనర్హత పిటిషన్‌పై స్పీకర్ జాప్యం చేస్తే సుప్రీంకోర్టుకు వెళ్తామని బీజేపీ చెప్తుంది. ఈ నేపథ్యంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు అన్నది ఆసక్తికరంగా మారింది.

## చంద్రబాబుపై నిప్పులు!

పిన్నెల్లి బెదిరించారనే అభియోగాలు నమోద య్యాయి. ఈ నేపథ్యంలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. పిన్నెల్లి ప్రస్తుతం నెల్లూరు జైలులో ఉన్నారు. ఈ క్రమంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా జగన్ ఆయనకు భరోసా ఇచ్చినట్టు తెలిసింది. తామంతా అండగా ఉంటామని.. భయపడవద్దని పిన్నెల్లికి జగన్ హామీ ఇచ్చారు. పోలీసులు పెట్టిన తప్పుడు కేసులపై సుప్రీంకోర్టు వరకు వెళ్లి పోరాడదామని చెప్పినట్టు తెలిసింది. కాగా నెల్లూరు సెంట్రల్ జైలు నుంచి జగన్ బయటకొచ్చాక సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. చంద్రబాబు పాపాలు శిశుపాలుడి పాపాల్లా పండుతాయన్నారు. టీడీపీకి ఓటు వేయలేదన్న కారణంతో వైసీపీ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని జగన్ మండిపడ్డారు. రాష్ట్రంలో వైఎస్సార్ విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. కారంపూడి సీఐని పిన్నెల్లి కనీసం చూసిన దాఖలాలు లేవన్నారు. మే 14న ఘటన జరిగితే మే 23న పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదు చేశారని తెలిపారు. నిజంగా సీఐపై దాడి జరిగి ఉంటే ఆ మరుసటి రోజు కేసు ఎందుకు పెట్టలేదని నిలదీశారు. చంద్రబాబు పాపాలకు లెక్క జమ చేసి ప్రజలు చంద్రబాబుకు గట్టిగా జవాబిచ్చే రోజులు తొందరలోనే ఉన్నాయని జగన్ తెలిపారు. బడులు ప్రారంభమైనా అమ్మ ఒడి ఇవ్వడం లేదన్నారు. రాష్ట్రాన్ని చంద్రబాబు రావణకాష్టంగా మారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి రాజకీయాలు ఎక్కువ కాలం నిలబడవన్నారు. ఇచ్చిన హామీలు పక్కనపెట్టి చంద్రబాబు విధ్వంసకర రాజకీయాలు చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. తమ పాలనలో కులం, మతం, ప్రాంతం చూడకుండా సంక్షేమ పథకాలు అమలు చేశామని గుర్తు చేశారు. ఇప్పుడు మాత్రం ఆస్తుల విధ్వంసం, దాడులతో ఏపీని రావణం కాష్టం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు మంచి చేసినా తమ పార్టీ ఓడిపోయిందని, చంద్రబాబు చేసిన మోసపూరిత హామీలతో కూటమి అధికారంలోకి వచ్చిందని జగన్ అన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదన్నారు. ఎవరు తప్పు చేసినా తప్పు అని నాయకుడిగా చెప్పాల్సి ఉందన్నారు. అయితే దగ్గరుండి దాడులను ప్రోత్సహించడం అతి దుర్మార్గమన్నారు. దాడులను ఆపాలని తాము కోరడం లేదని.. హెచ్చరిస్తున్నానన్నారు. ఇదే మాదిరిగా దాడులు కొనసాగితే ఎవరూ చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రియాక్షన్ అనేది కచ్చితంగా ఉంటుందని చంద్రబాబుకు చెబుతున్నానన్నారు.

## హైకోర్టు ఆదేశాలు!

ఈ కూల్చివేతలను ఆపాలని హైకోర్టును ఆశ్రయించారు. నేపథ్యంలో హైకోర్టు తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలో వైకాపా కార్యాలయాల కూల్చివేతల అంశంలో దాఖలైన పిటిషన్లపై ఏపీ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. అధికారులు కూల్చివేతల్లో చట్టనిబంధనలు పాటించాలని ఆదేశించింది. కూల్చివేతకు సిద్ధమయితే ప్రతిదశలో వైసీపీ నేతలు వాదనలు వినిపించేందుకు అవకాశమివ్వాలని కోర్టు ఆదేశించింది. ప్రజలకు ఇబ్బంది కలిగేలా ఉన్న సందర్భంలో మాత్రమే కూల్చివేతలపై ఆలోచించాలని కోర్టు సూచించింది. అధికారులు అనుమతులు లేవంటూ తమ పార్టీ కార్యాలయాలు కూల్చివేస్తున్నారంటూ పలువురు వైస్సీపీ నేతలు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై హైకోర్టు విచారణ చేపట్టి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా హైకోర్టు వైసీపీ తరఫున న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ తాము వివిధ ప్రభుత్వ శాఖల నుంచి అన్ని అనుమతులు తీసుకున్నామని.. అనుమతులు తీసుకున్నాకే పార్టీ కార్యాలయాలను నిర్మిస్తున్నామని న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. అలాగే లీజు కింద చెల్లించాల్సిన నిర్దేశిత సొమ్మును కూడా ముందుగానే చెల్లించాలని తెలిపారు. అన్ని అనుమతులు ఉన్నా, నిర్దేశిత రుసుములు చెల్లించినా కూటమి నేతల ఒత్తిడితో అధికారులు తమ పార్టీ కార్యాలయాలను కూల్చివేస్తున్నారని వైసీపీ తరఫున న్యాయవాదులు వాదనలు వినిపించారు. మరోవైపు ప్రభుత్వం తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ రాష్ట్రంలో అత్యంత విలువైన ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను వైసీపీ నేతలు కొల్లగొట్టారని.. వేరే అవసరాల కోసం కేటాయించిన ప్రభుత్వ భూముల్లో వైసీపీ కార్యాలయాలను నిర్మిస్తున్నారని తెలిపారు. ఈ నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వ శాఖల నుంచి అవసరమైన అనుమతులు తీసుకోలేదన్నారు. ఈ నేపథ్యంలో ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వైసీపీ కార్యాలయాల కూల్చివేతల విషయంలో అధికారులు చట్ట నిబంధనల ప్రకారం నడుచుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రజలకు ఇబ్బంది కలిగితే వాటిని కూల్చేవేయవచ్చని తెలిపింది. అయితే కూల్చివేతలకు ఉపక్రమించేటప్పుడు ప్రతి దశలోనూ వైసీపీ నేతల వాదనలు కూడా వినాలని సూచించింది.

## మోడీతో చంద్రబాబు భేటీ !

ఎన్డీఏ ఎంపీలు కూడా ఆ భేటీలో ఉన్నారు. ఆ తర్వాత కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, శివరాజ్‌సింగ్ చౌహాన్, అమిత్ షా, మనోహర్ లాల్ ఖట్టర్, హర్దీప్ సింగ్ పురీతో భేటీ కానున్నారు. ఇక, కేంద్ర విమానయాన శాఖ మంత్రి, టీడీపీ నేత కింజరాపు రామ్మోహన్ నాయుడుకు రెండు కమిటీల్లో చోటు దక్కింది. పార్లమెంటరీ వ్యవహారాల కమిటీతో పాటు రాజకీయ వ్యవహారాల కమిటీలో రామ్మోహన్ ఉన్నారు. అదే విధంగా, రాజకీయ వ్యవహారాల కమిటీలో బొగ్గు గనుల శాఖ మంత్రి, టీబీజేపీ చీఫ్ కిషన్ రెడ్డికి చోటు దక్కింది. ఇక, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు పార్లమెంటరీ వ్యవహారాల కమిటీలో మోదీ చోటిచ్చారు. కాగా, ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ రోజు సాయంత్రం ప్రధాని మోదీతో భేటీ కానున్నారు. లోక్‌సభ సమావేశాల దృష్ట్యా వీరి గత భేటీ వాయిదా పడింది. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. తెలంగాణకు సంబంధించిన పలు అంశాలు, కేంద్రం నుంచి రావాల్సిన అనుమతులు, లభించాల్సిన ఆర్థిక సహకారం, కేంద్ర పథకాల నిధుల విడుదలలో జాప్యం తదితర అంశాలను ప్రధాని దృష్టికి రేవంత్ తీసుకెళ్లనున్నారు.

## భారీ గృహ సముదాయ ప్రాజెక్టు

అనుభవం ఉంది. ఆ తర్వాత దుబాయిలో కొంత కాలం ఉద్యోగం చేశారు. 2004 నుంచి దుబాయిలో వ్యాపారం మొదలుపెట్టారు. ఇతర సంస్థల భాగస్వామ్యంతో నిర్మాణ రంగంలోకి ప్రవేశించారు. ప్రస్తుతం సొంతంగా భారీ గృహ సముదాయ ప్రాజెక్టులను చేపడుతున్నారు. భారత్‌లో 6, అమెరికాలో 3 స్థిరాస్తి ప్రాజెక్టులను చేపట్టారు. **అన్ని ఆదాయ వర్గాలకు అనువుగా :** ఇవానా గృహ సముదాయాన్ని అన్ని ఆదాయ వర్గాలకు అనువుగా నిర్మిస్తున్నట్టు అచ్యుతరావు తెలిపారు. తాను సైతం మధ్యతరగతి నుంచి వచ్చానని చెప్పారు. తొలుత అద్దె ఇళ్లలో ఉన్నానని, మూడు దశాబ్దాల్లో అంచలంచెలుగా ఎదిగామని వివరించారు. అపార్ట్‌మెంట్లలో ఉండేవారి అభిరుచులు, వారి అంచనాలను పరిగణలోకి తీసుకునే సమగ్ర ప్రణాళికతో సాధ్యమైనన్ని వసతులు కల్పిస్తూ నిర్మాణాలు చేపడుతున్నట్టు తెలిపారు. **గ్యాడ్జెట్ల నుంచి గార్డెన్‌కు :** భార్యాభర్తలిద్దరూ వృత్తి, వ్యాపారాల్లో నిమగ్నమైతే వారి కుటుంబంలోని చిన్నారులు, వృద్ధులు మొబైల్, టీవీ, కంప్యూటర్లతో కాలక్షేపం చేస్తున్నారు. ఈ పద్ధతిని దూరం చేసి వారు కూడా ఆహ్లాదకరంగా ఉద్యానాల్లో విహరించేలా, క్రీడలతో మానసికోల్లాసం పొందేలా తమ నివాస ప్రాంగణాన్ని తీర్చిదిద్దుతున్నామని అచ్యుతరావు తెలిపారు. ఒక లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు క్లబ్ హౌస్‌లు నిర్మిస్తున్నామని.. ఇవి కాక టవర్లపైన ఒక లక్ష చదరపు అడుగుల్లో గార్డెన్, స్విమ్మింగ్ పూల్‌తోపాటు 3 బేస్‌మెంట్ పార్కింగ్‌ల తరువాత ఒక ఫ్లోర్ మొత్తాన్ని చిన్నారులు, పెద్దల వ్యాహ్యాళికి అనువుగా కేటాయించామని చెప్పారు. వాకింగ్, సైక్లింగ్ ట్రాక్స్ ఉంటాయి. అపార్ట్‌మెంట్ల నిర్వహణ కోసం ఫ్లాట్ యజమానులు ఏర్పాటు చేసుకునే కార్పస్ ఫండ్‌కు అదనంగా తాము కల్పిస్తున్న కొన్ని క్రీడా సదుపాయాలకు కోచ్‌ల సహా నిర్వహణ నిమిత్తం తమ సంస్థ తరఫునా ఫండ్ నెలకొల్పి ఫ్లాట్ యజమానులకు భారం లేకుండా కొనసాగిస్తామని ఆయన అన్నారు.

**1,000 మందితో ఫంక్షన్ చేసుకునేలా :** 3.5 ఎకరాల్లో నిర్మిస్తున్న పార్కుతోపాటు ఇతర సదుపాయాల వల్ల 1,000 మంది వరకు అతిథులతో పెళ్లిళ్ల వంటి శుభకార్యాలు చేసుకునేందుకూ నివాసితులకు సౌకర్యంగా ఉంటుందని అచ్యుతరావు తెలిపారు. సూపర్‌మార్కెట్, బ్యాంక్, పిల్లల ట్యూషన్లకు కావాల్సిన గదులతోపాటు చిన్నారుల కోసం క్రష్ కూడా నిర్మిస్తామని చెప్పారు. వర్క్ ఫ్రం హోమ్‌కు వీలుగా ప్రతి టవర్‌లో కింది అంతస్తుల్లో ఏర్పాట్లు ఉంటాయన్నారు.

**అంత్యక్రియలకు ప్రత్యేకంగా :** అపార్ట్‌మెంట్‌లో ఎవరైనా చనిపోతే అంత్యక్రియల ఏర్పాట్ల కోసం ఆ కుటుంబ సభ్యులు చాలా ఇబ్బందులు పడుతుంటారు. ఇతరులకు అసౌకర్యం అవుతుందని ఫీలవుతుంటారు. సుదూర ప్రాంతాలు, విదేశాల్లో ఉన్న కుటుంబ సభ్యులు వచ్చేవరకు మూడు బాడీలు ఉంచగలిగే స్థాయిలో ఫ్రీజర్ వ్యవస్థ సహా పలు ఏర్పాట్లను ప్రాంగణంలో చేస్తున్నట్టు అచ్యుతరావు వివరించారు.

**నాణ్యమైన ఉత్పత్తులనే:** ఇటీవలి సందర్భాల్లో భారీ వర్షాలు, ఈదురు గాలులకు కొన్ని హైరైజ్ అపార్ట్‌మెంట్లలో కిటికీలు పాడవడం గమనించామని, ఆ ఇబ్బంది రాకుండా అంతర్జాతీయ, అత్యుత్తమ సాంకేతిక సంస్థల ప్లానింగ్ ప్రకారం నాణ్యమైన ఉత్పత్తులనే వినియోగిస్తున్నట్టు అచ్యుతరావు వెల్లడించారు. కప్‌బోర్డులతోసహా కిచెన్ క్యాబినెట్ల వంటివి తమ వద్ద ఎంచుకోవచ్చని చెప్పారు.

## ఓటమిని ఒప్పుకోని జగన్..హాట్ కామెంట్స్!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** : వైసీపీ ప్రభుత్వంపై తీవ్రంగా ప్రజా వ్యతిరేకత ఉండడం వల్లే ఆయన ఓడిపోయారని వైసీపీ నేతలు మొదలు రాజకీయ విశ్లేషకులు వరకు అందరూ చెబుతున్నారు. కానీ, మాజీ సీఎం జగన్ మాత్రం వైసీపీపై వ్యతిరేకత వల్ల తాము ఓడిపోలేదని తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు మంచి చేసి వైసీపీ ఓడిపోయిందని, వ్యతిరేకతతో ఓడిపోలేదని జగన్ అన్నారు. చంద్రబాబు ఇచ్చిన మోసపూరిత హామీలకు ప్రజలు ప్రభావితులై ఓటు వేశారని, 10 శాతం ఓట్లు అటు వెళ్లడంతోనే చంద్రబాబు గెలిచారని జగన్ చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వస్తున్నాయి. తల్లికి వందనం, రైతు భరోసా పథకాలను ఇప్పటివరకు ఇవ్వకపోవడంతో చంద్రబాబు విఫలమయ్యారని ఆరోపించారు. నెలకు 1500 చొప్పున ఎప్పటి నుంచి ఇస్తారని మహిళలు చంద్రబాబును అడుగుతున్నారని జగన్ అన్నారు. టీడీపీకి ఓటు వేయలేదన్న కారణంతో వైసీపీ సానుభూతిపరులు, మద్దతుదారుల ఆస్తులు ధ్వంసం చేస్తున్నారని, దొంగ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ విగ్రహాలు ధ్వంసం చేస్తున్నారని, రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చారని విమర్శించారు. హామీలు నిలబెట్టుకోవడంపై చంద్రబాబు శ్రద్ధ చూపించాలని, అలా కాకుండా భయాందోళనలు సృష్టించి, దొంగ కేసులు పెట్టి వైసిపి నేతలను వేధించడంపై కాదని జగన్ అన్నారు. దుర్మార్గపు ఆలోచనలతో చంద్రబాబు అడుగులు వేయడం ఏం రాజకీయమని విమర్శించారు. ప్రజలు తనకు ఎందుకు ఓటు వేశారో చంద్రబాబు ఆలోచించుకోవాలని జగన్ హితవు పలికారు. అయితే, ప్రజావ్యతిరేకత ఉండటం వల్లే వైసీపీ ఓడిపోయింది అన్న విషయాన్ని మాత్రం జగన్ అంగీకరించడం లేదు. దీంతో, జగన్ తాజా కామెంట్లపై సోషల్ మీడియాలో విమర్శలు వస్తున్నాయి.

## బాలికతో అసభ్య ప్రవర్తన.. వైసీపీ మాజీ ఎమ్మెల్యే అరెస్టు!



**కర్నూలు, విశ్వంవాయిస్ న్యూస్** : తన ఇంట్లో పనిచేసే బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన కర్నూలు జిల్లా కోడుమూరు వైసీపీ మాజీ ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. 2019లో కోడుమూరు నుంచి వైసీపీ తరఫున జరదొడ్డి సుధాకర్ గెలుపొందారు. 2024లో జగన్ ఆయనకు సీటును కేటాయించలేదు. కోడుమూరు సీటును నాటి పురపాలక మంత్రి ఆదిమూలపు సురేశ్ సోదరుడు ఆదిమూలపు సతీశ్ కు ఇచ్చారు. అయితే సోదరులిద్దరూ ఎన్నికల్లో చిత్తుగా ఓడారు. కాగా వైసీపీ మాజీ ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ గతంలో తన ఇంట్లో పనిచేసే బాలికతో అనుచితంగా ప్రవర్తించారు. దీనికి సంబంధించిన వీడియో కూడా ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీంతో ఈ ఘటనపై ఇటీవల పోలీసులు ఆయనపై కేసు పెట్టారు. ఈ నేపథ్యంలో కర్నూలులోని నివాసంలో ఉన్న జరదొడ్డి సుధాకర్ ను కర్నూలు టూటౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయనను వైద్యపరీక్షల కోసం కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. ఆ తర్వాత సుధాకర్ ను కోర్టులో ప్రవేశపెట్టారు. దీంతో కోర్టు ఆయనకు రిమాండ్ విధించింది. ఇంట్లో పనిచేసే బాలికతో సుధాకర్ ప్రవర్తన వీడియో రూపంలో వెలుగుచూడటంతో ఆయనపై మహిళా సంఘాలు ధ్వజమెత్తాయి. ఎన్నికల ముందే ఈ వీడియో వెలుగు చూసింది. అయితే అప్పుడు వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో ఆయనపై ఎలాంటి కేసు దాఖలు కాలేదు. ఇప్పుడు ప్రభుత్వం మారడంతో బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు జరదొడ్డి సుధాకర్ పై పోలీసులు పోక్సో యాక్ట్ కింద కేసు పెట్టి అరెస్టు చేశారు. ఈ కేసులో బాధితురాలు మైనర్ కావడంతో పోలీసులు ఈ కేసును సీరియస్‌గా తీసుకున్నారు. కాగా వైసీపీ మాజీ ఎమ్మెల్యే సుధాకర్ అరెస్ట్ కర్నూలు జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. గత ఎన్నికల్లో ఆయనకు సీటు రాకపోయినా వైసీపీలోనే కొనసాగారు. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై వైసీపీ అధిష్టానం ఎలా స్పందిస్తుదనేది ఆసక్తికరంగా మారింది.

# ఎడిటర్ వాయిస్

## తొందరపాటు చర్చ

ఇప్పటివరకు అమలులో వున్న బ్రిటీష్ చట్టాల స్థానాల్లో కేంద్రం తీసుకొచ్చిన కొత్త నేర చట్టాలు జులై 1, సోమవారం నుంచి దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చాయి. ఇండియన్ పీనల్ కోడ్ (ఐపిసి), కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ (సి.ఆర్.పి.సి), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ (ఐ.ఎ.ఎ) స్థానంలో భారతీయ న్యాయసంహిత (బి.ఎన్.ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బి.ఎన్.ఎస్.ఎస్), భారతీయ సాక్ష్య అధినియం (బి.ఎస్.ఎ) అమలులోకి వచ్చాయి. అయితే వివిధ వర్గాల నుంచి నూతన చట్టాలపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. చర్చ లేకుండా ఆమోదించడమేంటని పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగాయి. వీటి అమలు నిలిపివేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో ఇప్పటికే ఓ పిటిషన్ దాఖలైంది. గతేడాది డిసెంబర్‌లో సదరు చట్టాల తాలూకు బిల్లుల ఆమోదం సందర్భంగా లోక్‌సభ, రాజ్యసభ నుంచి ఏకంగా 146 మంది విపక్ష ఎంపీలను సస్పెండ్ చేశారనీ, పార్లమెంటు సభ్యులతో చర్చ జరపకుండానే కేంద్రం బిల్లులను ఏక పక్షంగా ఆమోదించిందని పిటిషనర్లు అంజలీ పటేల్, ఛాయా మిశ్రా పేర్కొన్నారు. ప్రజల నుంచి కూడా ఈ కొత్త చట్టాలపై అభిప్రాయాలు సేకరించలేదన్నారు. పశ్చిమ బెంగాల్, తమిళనాడు ముఖ్యమంత్రులు ఈ చట్టాల అమలును వ్యతిరేకిస్తున్నారని గుర్తుచేశారు. ఈ చట్టాల ప్రకారం నిందితులకు బెయిలిచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గిపోతాయని, పోలీసులకు విపరీతమైన అధికారాలు సంక్రమిస్తాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. మరొక వైపు ఈ కొత్త నేరచట్టాల అమలును పార్లమెంటులో చర్చించేంత వరకు వాయిదా వేయాలని కోరుతూ పౌరహక్కుల ప్రజా సంఘం (పి.యు.సి.ఎల్) కేంద్ర న్యాయ శాఖా మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌కు లేఖ రాసింది. క్రిమినల్ లాయర్లు, దర్యాప్తు సంస్థలు, న్యాయమూర్తులు, సాధారణ పౌరులతో విస్తృత స్థాయిలో సంప్రదించి వారి అభిప్రాయాలను సేకరించకుండానే ఈ చట్టాలను తొందరపాటుతో తీసుకొచ్చారని గుర్తుచేసింది. భారతదేశ ప్రజాస్వామ్యంపై దీర్ఘకాలికంగా తీవ్ర ప్రభావం చూపే ఈ చట్టాలపై ఇప్పటికైనా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చలు జరపాలని, అప్పటివరకు వాటి అమలును వాయిదా వేయాలని పి.సి.ఎల్ గట్టిగా కోరింది. వలస చట్టాల నుంచి బయట పడుతున్నామని చెబుతూనే నాటి బ్రిటీష్ చట్టాలలోని అనేక అంశాలను యథాతథంగా నూతన చట్టాల్లో కూడా తీసుకొచ్చారని పి.యు.సి.ఎల్ వెల్లడించింది. న్యాయ సంహిత చట్టంలో గ్యాంగ్, వ్యవస్థీకృత నేరస్తులు, ముఠాల వంటి పదాలు ఉన్నాయి. కానీ, వాటిని స్పష్టంగా నిర్వచించలేదు. ఫలితంగా అమాయకులను కూడా కేసుల్లో ఇరికించే అవకాశాలున్నాయని న్యాయ నిపుణులు అంటు న్నారు. న్యాయ సంహిత ప్రకారం మానసిక వికలాంగులకు విచారణ నుంచి రక్షణ లభిస్తుంది. అయితే బుద్ధిమాంద్యం ఉన్నవారిని ఈ కేటగిరిలో చేర్చలేదు. దీంతో వారిపై కూడా కేసులు నమోదు చేయవచ్చు. నాగరిక్ సురక్ష సంహిత ప్రకారం పోలీసులు నిందితులను తమ కస్టడీలో 15 రోజులు ఉంచుకోవచ్చు. అంతేకాదు, ఆ తర్వాత కూడా 40 నుంచి 60 రోజులు వరకు అదనపు కస్టడీని కోరవచ్చు. ఈ కస్టడీని ఒకే దఫాలో కానీ పలు దఫాలలో గానీ అమలు పరచవచ్చు. తద్వారా నిందితుడికి న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసినా కూడా పోలీసులు కస్టడీలోకి తీసుకునే అవకాశం ఉంటుంది. ఎలక్ట్రానిక్ రికార్డులను ఎవిడెన్స్ యాక్ట్ ద్వితీయ స్థాయి సాక్ష్యాధారాల (సెకండరీ లెవల్ ఎవిడెన్స్)గా పరిగణిస్తే, దాని స్థానంలో వచ్చిన భారతీయ సాక్ష్య అధినియమ్ వాటిని ప్రథమ స్థాయి సాక్ష్యాధారులుగా పరిగణిస్తుంది. తద్వారా స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌ల వంటి సాధనాలతో పాటు, సెమీ కండక్టర్ మెమరీలో నిక్షిప్తమై ఉన్న సమాచారాన్ని కూడా సాక్ష్యాధా రంగా భావిస్తుంది. వీటిని సాక్ష్యంగా పరిగణించే కొత్త చట్టం పోలీసులు వీటిని నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్నప్పుడు లేదా తనిఖీ నిర్వహించి నప్పుడు వాటిల్లో లేని సమాచారాన్ని పోలీసులే స్వయంగా గతంలో మాదిరిగా "పెగాసస్" వంటి ఏదైనా సాఫ్ట్ వేర్‌తో చొప్పించే ప్రమాదకరమైన పరిస్థితి కూడా ఉంటుంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

## ఘనంగా స్వాతంత్ర్య సమరయోధుడు
# జయంతి వేడుకలు



**ఒంగోలు /విశ్వం వాయిస్ :** అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేస్తూ జిల్లాలో సమ్మిళిత అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 127 వ జయంతిని పురస్కరించుకుని గురువారం ఒంగోలులోని గిరిజన భవనంలో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు పోరాట పటిమను నేటితరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్ర్య సాధన తో పాటు గిరిజనుల హక్కులపై అల్లూరి అలుపెరగని పోరాటం చేశారని ఆమె కొనియాడారు. ఆయన స్ఫూర్తితో జిల్లాలోని గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు . గిరిజనుల ఆరోగ్యము, విద్య, నైపుణ్యాభివృద్ధి తో పాటు గిరిజన మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా చూస్తామన్నారు. ప్రభుత్వ పథకాలను ఈ దిశగా సమర్థంగా అమలు చేస్తామని కలెక్టర్ చెప్పారు. చదువుకు దూరమైన గిరిజన బిడ్డలు తిరిగి పాఠశాలలకు వెళ్లేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కేంద్రమైన ఒంగోలులో ప్రీమెట్రిక్ గిరిజన హాస్టల్ ఏర్పాటుతో పాటు జిల్లాలోని గిరిజన వసతి గృహాలలో మెరుగైన వసతులు కల్పించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాథరావు, బీసీ సంక్షేమ అధికారి అంజల, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి లక్ష్మానాయక్, మైనారిటీ సంక్షేమ అధికారి నారాయణ, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జున్ నాయక్, మైనారిటీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధనలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదిలక్ష్మి, ఇతర అధికారులు, గిరిజన సంఘాల నాయకులు పేరం సత్యనారాయణ, ఈగా శ్రీనివాసరావు, భూమని.మంతన్న, రమావత్ సైదా నాయక్, రాపూరి శ్రీను, శ్రీరామ శ్రీను, యక సిరి.అంజిబాబు, చలంచర్ల. ప్రసాద్, మాణికల గోపాలకృష్ణ, పత్లావత్ రాము నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య భోదన,
# ఉత్తమ నైపుణ్య శిక్షణ విద్యార్థులకు అందించాలి

### అధికారులనుఆదేశించిన జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి



**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ఇంటర్మీడియేట్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలో బోధన, సదుపాయాలు, సమస్యలపై సదరు శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దేశానికి, రాష్ట్రానికి మంచి నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను అందించేలా ఉన్నత విద్యా బోధన ఉండాలని సూచించారు. యువ తకు మెరుగైన, విస్తృతమైన ఉపాధి అవకాశాలను అందించేందుకు సేవా, పరిశ్రమల రంగాలు కోరుకుంటున్న నైపుణ్యాలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేసి వాటిపై శిక్షణల ను ఉన్నత విద్యలో పొందుపరచాలని ఆయన కోరారు. ఉన్నత విద్యా కళాశాలల సమస్యలను సమీక్షిస్తూ అచ్చంపేటలోని ఎంఎస్ఎన్ పిజి ఎక్స్ టెన్షన్ సెంటర్ (అక్కూ)లో గ్రీన్ బెల్ట్ కు నిర్ధేశించిన భూములు ఆక్రమణకు గురైనట్లు సెంటర్ ప్రిన్సిపాల్ తెలిపిన అంశంపై సర్వే చేయించి తగు చర్యలు చేపడతమాని కలెక్టర్ తెలిపారు. ఎన్.హెచ్.216 విస్తరణ కొరకు సేకరించిన పిజి సెంటర్ భూములకు పరిహారం చెల్లింపు గురించి ఎన్.హెచ్. అధికారులను కోరతామని తెలిపారు. ఇంటర్మీడియేట్ ఉత్తీర్ణతా ఫలితాల్లో గత సంవత్సరం రాష్ట్ర సగటు 80 శాతం ఉండగా, జిల్లాలో కేవలం 71 శాతం ఉండటం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసారు. మంచి ఫలితాల సాధనలో ఏఏ కళాశాలలు వెనుకబడు తున్నాయో విశ్లేషించేందుకు గడచిన 5 విద్యాసంవత్స రాల్లో జిల్లాలోని కళాశాల వారిగా సాధించిన ఫలితాల వివరాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధి కారిని ఆదేశించారు. పిఠాపురం, ఏలేశ్వరం డిగ్రీ కళాశా లల భవనాల నిర్మాణానికి స్థలం అందుబాటులో ఉన్నందున, అవసరమైన నిధుల మంజూరుకు ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. పిఆర్ డిగ్రీ కళాశాల గేట్ వద్ద ఈట్ స్ట్రీట్ నిర్వహణ వల్ల అసౌకర్యంగా ఉందని ప్రిన్సిపాల్ తెలియజేయగా, ఈ అంశంపై మున్సిపల్ అధికారులతో చర్చించి తగు నిర్ణయం గైకొంటామని, ప్రత్యామ్నాయంగా జిల్లా పరిషత్ కార్యాలయం వైపున ఉన్న గేట్ వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇండస్ట్రియల్ రిక్వైర్ మెంట్ కనుగుణమైన కోర్సులను నిర్వహించాలని, ఆయా అంశాల్లో ప్రావీణ్యత కలిగిన ఫాకల్టీని నియమించాలని సూచించారు. అలాగే విద్యార్థులకు ఉపాధి కల్పించేందుకు ప్లేస్ మెంట్ కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కాలేజియేట్ విద్యాధికారి, పిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.వి.తిరుపాణ్యం, ఇంటర్మీడియేట్ విద్యాధికారి జి.జి.కె.నూకరాజు, సాంకేతిక విద్య శాఖ ఓఎస్డి డి.ఎస్.వి.ఎవిఎస్.ప్రసాద్, అక్కూ ఎంఎస్ఎన్ పిజి సెంటర్ ప్రిన్సిపాల్ ప్రశాంతిశ్రీ పాల్గొన్నారు.

# తెల్ల పాలకులను గడగడలాడించిన అల్లూరి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటిష్ పాలకులను గడగడ లాడించిన స్వాతంత్ర సమర యోధుడు, విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు అమరుడనీ కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు కీర్తించారు. అని అతి చిన్న వయసులోనే నాటి బ్రిటిష్ దుష్ట పాలనను అంతమొందించాలని బ్రిటిషు ముష్కరులపై మన్య ప్రాంతం నుండి స్వతంత్ర ఉద్యమాన్ని అల్లూరి నడిపించాలని జ్యోతుల గుర్తు చేశారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం గొల్లప్రోలు మండలం జాతీయర హదారిలో వన్నెపూడి – కొడవలి కూడలిలో శ్రీ అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద అల్లూరి జయంతి ఉత్సవాన్ని గురువారం ఉదయం కొడవలి అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. సంఘం ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పాల్గొని అల్లూరి సీతా రామరాజు విగ్రహనికి పూల మాలలు వేసి ఆయనకు ఘనంగా జ్యోతుల నివాళు లను అర్పించారు. అనంతరం జ్యోతుల శ్రీనివాసు మాట్లాడారు. బ్రిటిష్ పాలకులు భారత దేశం విడిచి వెళ్లడానికి అల్లూరి సీతారామరాజు ముఖ్యపాత్ర పోషించారని, బ్రిటిష్ పాలకుల అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిన అల్లూరి సీతారామ రాజును అతి చిన్న వయసులోనే నాటి బ్రిటిష్ పాలకులు వారి తుపాకులకు బలి చేసి పొట్టన పెట్టుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా వేడుకకు విచ్చేసిన ప్రజలు అందరికీ స్వీట్స్ ను పంచారు. ఈ కార్యక్రమంలో కొడవలి గ్రామజన సేన అధ్యక్షులు నక్కా నారాయణమూర్తి, మద్దాల రామకృష్ణ, మల్లిపాం కోటేశ్వరరావు, పిర్ల నాగార్జున, నక్కా ప్రకాష్, పండు, నక్క వంశీ, పిర్ల సింహాద్రి, కుక్కా శ్రీను, కొమ్మూరి కృష్ణ, ఆకుల అర్జున్, జ్యోతుల సీతరాంబాబు, శాఖా సురేష్, వట్టూరి శ్రీను, ఆకుల అర్జున్, మేడిబోయిన శ్రీను, కాపారపు పూసలు, జ్యోతుల గోపి, సఖినాల రాంబాబు, మంతెన గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమలాపురంలో ఘనంగా రంగా జయంతి వేడుకలు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం ఈదరపల్లి రంగా సెంటర్ నందు రంగాటీమ్ అజాద్ ఫౌండేషన్ అధ్యక్షులు ఆజాద్ నాగసుధ కొండ ఆద్వర్యంలో జనసేన నాయకులు చింతాపల్లి చిన్నా అధ్యక్షతన వంగవీటి మోహన రంగా జయంతి సందర్భంగా రంగా విగ్రహనికి పూల మాలలు వేసి కేక్ కట్ చేసి కార్యక్రమం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిలుగా నల్లా విష్ణు ,నల్లా పవన్ ,అబ్బిరెడ్డి సురేష్ విచ్చేశారు. చింతపల్లి చిన్నా మాట్లాడుతూ ఈదరపల్లి లో రంగా విగ్రహం పెద్దది పెట్టాలి అని దానికి నాయకులు అందరూ కులమతాలకు అతీతంగా సహకరించాలి అని కోరారు. దీనికి గాను నల్లా పవన్ ,అబ్బిరెడ్డి సురేష్ ఆజాద్ నాగసుధ కొండ అందరిని కలిపి తప్పకుండా మళ్ళీ సంవత్సరం జయంతి కి పెద్ద విగ్రహం ఏర్పాటు చెసే విధంగా కృషి చెస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు సుందరనీడి నాయుడు, పోలిశెట్టి వీరబాబు,తిరుమునాదం జాంబా,మోటుపల్లి బాలు,కొత్తపల్లి వంశి,కురసాల దొరబాబు,మంజురి,కురసా రాము,బండారు సురేష్,పోతుల గిరి, అబ్బిరెడ్డి మూర్తి, అడపా పుష్కర్, చల్లా జానకి తదితరులు పాల్గొన్నారు.

# ఈఎస్ఐ ఆసుపత్రిని సందర్శించిన ఎంపీ ఉదయ శ్రీనివాస్



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లా కేంద్రం కాకినాడలో సాంబమూర్తి నగర్ లో గల ఈఎస్ఐ ఆసుపత్రిని గురువారం కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ సందర్శించారు. తొలుత ఆయన ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో సమావేశమై రోగులకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం ఆయన ఆసుపత్రి సూపరిండెంట్ డా. కె. శ్రీనివాసరావు తో కలిసి ఆసుపత్రి లో మెడికల్ వార్డులు, వైద్యుల ఛాంబర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం 100 కోట్లు పైనే వెచ్చించి కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా అత్యాధునిక హంగులతో ఆసుపత్రిని నిర్మించడం జరిగిందన్నారు. అతి త్వరలో పూర్తిస్థాయి సేవలతో ఆసుపత్రి రానుందని, భవిష్యత్తులో ఆసుపత్రిలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎంపీ ఉదయ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెంట్ డా. కె. శ్రీనివాసరావు, డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ అరుణ్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ సమీర్ సౌరవ్ పాల్గొన్నారు.

## భారత స్వాతంత్ర చరిత్రలో అల్లూరి
# ఒక మహెూజ్వల శక్తి

### అల్లూరి కి 127వ జయంతి నివాళు లర్పించిన జిల్లా ఎస్పీ పి జగదీష్



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** స్వాతంత్ర సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి వేడుకలలో వారికి తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఘన నివాళులర్పించినారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ పీ జగదీష్ అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలలో భాగంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళులర్పించినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర చరిత్రలో ఒక మహెూజ్వల శక్తి, సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు అని, భారతదేశ స్వాతంత్ర సంగ్రామ చరిత్రలో అల్లూరి సీతారామరాజు పోరాటాలు చిరస్మరణీయమని, ఈయన నేటి తరానికి ఆదర్శం అని, వీరి స్ఫూర్తితోనే నేటి యువతరం ముందుకు సాగాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (లా అండ్ ఆర్డర్)పి. అనిల్ కుమార్, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు, డి.ఎస్.పి( ఎస్ బి) డి. ప్రభాకర్, డి.ఎస్.పి(ఏ ఆర్) టీ.వీ. ఆర్. కె. కుమార్ , ఇన్స్పెక్టర్( ఎస్ బి) సూర్య అప్పారావు , జిల్లా పోలీసు అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఆర్. రఘురాం,వైస్ ప్రెసిడెంట్ జే. సాయి మహేష్ ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అల్లూరి ఆదర్శ మార్గంలో మనం పయనించాలి



**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** అల్లూరి ఆదర్శ మార్గంలో మనం పయనించాలని కాకినాడ జిల్లా పితాపురం, ప్రత్తిపాడు నియోజకవర్గాల జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్త మేకల కృష్ణ పిలుపును ఇచ్చారు. ప్రత్తిపాడు నియోజకవర్గం మండల కేంద్రం శంఖవరంలోని అల్లూరి విగ్రహం వద్ద స్వాతంత్ర్య సమర యోధుడు, మన్యం వీరుడు, విప్లవజ్యోతి స్వర్గీయ అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని గురువారం ఉదయం ఆ విగ్రహ ఆవిష్కరణ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అల్లూరి విగ్రహానికి పూల మాలలను వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అల్లూరి విగ్రహ ఆవిష్కరణ కమిటీ సభ్యుడు మేకల కృష్ణ మాట్లాడారు. ఎదిరించే వాడు లేకపోతే బెదిరించే వాడిదే రాజ్యం అన్నట్టు నాటి భారత దేశంలో బ్రిటిష్ పాలన కొనసాగేదని కృష్ణ పేర్కొన్నారు. మన్యంలోని పాడేరు, చింతపల్లి, రాజవొమ్మంగి ఘాట్ రోడ్లును నిర్మించే సమయంలో నిర్మాణ కూలీలతో బలవంతంగా పని చేయించే వారు అన్నారు. క్రూర మనస్తత్వ నర్సీపట్నం తాహసీల్దారు మేజర్ గూడాల్, బ్రిటిష్ అధికారులు గిరిజనులకు కనీస వేతనాలు కూడా ఇవ్వకుండ వెట్టి బానిసలుగా పని చేయించుకొంటూ హింసించే వారని వెల్లడించారు. నాటి మన్యం ప్రజల కష్టాలను బాల్యంలోనే చూసిన అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ అధికారులపై తిరుగుబాటు చేశారు అన్నారు. మన్యం, మైదాన ప్రాంతాల్లోని నాటి బ్రిటిష్ పాలకులపై అల్లూరి సీతారామరాజు తన సైన్యంతో మెరుపు దాడులతో బ్రిటిష్ పాలకులను గడగడ లాడించారని కృష్ణ పేర్కొన్నారు. సీతారామ రాజు తన ఆత్మ విప్లవ స్వయం ఉద్యమంలో భాగంగా 1923 లో అన్నవరంలోని నాటి బ్రిటీషు పోలీస్ స్టేషను సిబ్బందికి తొలుత ముందస్తు హెచ్చరికగా మిరపకాయ టపాను పంపి, ఆ తర్వాత స్టేషన్ను ముట్టడించిన ధీరోదాత్తుడు శ్రీ సీతారామరాజు. అక్కడ నుంచి కాలి నడకన సాయం కాలానికి శంఖవరం చేరుకుని స్థానిక మండల ప్రజా పరిషత్తు (మెయిన్) పాఠశాల ఆవరణలోని నూతి నీటితో స్నానమాచరించి ఆ రాత్రికి ఆ బడి బసలోనే రామరాజు విశ్రమించారు. ఈ సందర్భంలో స్వాతంత్ర ఉద్యమం గూర్చి నాటి గ్రామ పెద్దలకు, గోళీకాయల ఆటలు ఆడి విలువైన సమయాన్ని వృధా కాలక్షేపం చేయొద్దని, దానికి బదులుగా స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనాలని కొందరు యువతకు సీతారామరాజు హితవు చెప్పినట్టు వాఙ్మయ (అలిగఖిత) చరిత్ర ప్రచారంలో ఉంది. భారత ప్రజల హక్కుల కోసం అల్లూరి సీతారామరాజు ప్రాణత్యాగం చేశారని, ఆయన త్యాగ నిరతి దివ్యస్మృతికి ప్రతి సంవత్సరం రామరాజు జయంతి, వర్ధంతిలను నిర్వహిస్తూ, ఆయన ఆదర్శ మార్గంలో నిత్యం నడవాలని మేకల కృష్ణ పిలుపును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దాసరి లోవరాజు, బొర్రా వీర వెంకట సత్యనారాయణ, పర్వత రామకృష్ణ, బొమ్మిడి వెంకటరమణ, ముత్తం గోవింద్, గవరసాని దొంగబాబు, పిల్లా సూర్య నారాయణ, మరోతి సూరిబాబు, గాది నారాయణరావు, కోన సుబ్రహ్మణ్యం, కర్రి సతీష్, గండేటి కృష్ణ, బొమ్మడి సూర్యారావు, గవరసాని నాని, పేకేటి కోటేశ్వరరావు, కర్రి వినోద్, గంద్రేటి వెంకటేష్, ములగలపల్లి చిన్నా, కర్రి సురేష్, మేకల కోటేశ్వర అభిరామ్, నిట్లా వీరబాబు, సకిరెడ్డి బాబి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ పెన్షన్ దార్ల గుండెల్లో గుబులు



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: గత ప్రభుత్వ హయాంలో అనేక అక్రమాలకు పాల్పడి అడ్డుగోలుగా పెన్షన్ పొందుతున్న అనేకమంది లబ్ధిదారుల గుండెల్లో గుబులు నెలకొందని తెలుగుదేశంపార్టీ అధికార ప్రతినిధి ఏడవ క్లస్టర్ ఇంచార్జ్ నూనె వెంకన్న అన్నారు. గురువారం ఆయన విశ్వం వాయస్ తో మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు రెండు లక్షల 50వేల మంది లబ్ధిదారులు వివిధ రూపాల్లో అక్రమ పెన్షన్లు పొందుతున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారన్నారు. గత ప్రభుత్వంలో పలువురు వైకాపా నాయకులు అధికారులతో కుమ్మక్కై నిబంధనలకు తూట్లు పొడుస్తూ వయసు పెంపు, అంగవైకల్యం శాతం పెంపు వాటికోసం లబ్ధిదారుల నుండి అధిక మొత్తంలో వసూలు చేసి అక్రమ పెన్షన్లు మంజూరు చేసిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. అయితే ఇటీవల ఎన్డీఏ ప్రభుత్వం అక్రమ పెన్షన్లు పెంపుపై దృష్టి సారించి అవినీతి అధికారుల భరతం పట్టడానికి కార్యచరణ వేగంగా సిద్ధమవుతుందన్నారు. దీంతో అక్రమ పెన్షన్ దారులతో పాటు అటు అవినీతి అధికారుల గుండెల్లోనూ రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో మీ సేవలు ద్వారా ఈ అక్రమాలకు పాల్పడిన వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

## ధవలేశ్వరంలో వంగవీటి మోహనరంగా
# 77వ జయంతి వేడుకలు



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ధవలేశ్వరం గ్రామంలో స్థానిక గర్ల్స్ హై స్కూల్ వద్ద గల వంగవీటి మోహనరంగా జయంతి కార్యక్రమాన్ని రాధా రంగా మిత్రమండలి సభ్యుడు మాజీ ఉపసర్పంచ్ మెండసత్తులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంగవీటి మోహనరంగా విగ్రహానికి ధవలేశ్వరం రాధా రంగా మిత్రమండలి సభ్యులు స్థానిక నాయకులు డాక్టర్ తోరటి ప్రభాకర్ రావు, సాధనాల శివ, ఆళ్ల ఆనందరావు, వేగిశెట్టి కోదండ రామారావు, కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ముద్దాలఅను,శ్రీరంగం బాలరాజు, ముత్యాల పోసికుమార్, నారపరెడ్డి మురళి,దూది సాయి మెండ రాజేష్,వడ్లమూడి కుమార్,మరిస సూర్య ప్రకాష్,యడ్ల వెంకటేష్,అడపా శ్రీను,దిండి జగదీష్,అడపా హరీష్,పుట్టకొండ రాంబాబు,రంకి రెడ్డి వెంకటేష, కాపు యువత జంగాల వీధి ఫ్రెండ్ సర్కిల్ మేక సత్యనారాయణ,నాళ్ల రమేష్, ఏజిఆర్ నాయుడు, ధవలేశ్వరం రాధా రంగా మిట్టమండలి సభ్యులందరూ పాల్గొని వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాపు నాయకుడు పిల్ల సత్యసాయి మృతి పట్ల సభ్యులందరూ రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం/ జూలై/5/2024

04

www.viswamvoice.com


### ద్వారంపూడి అవినీతితో
# పోర్టు కార్మికుల జీవితాలు చీకటి మయం

**ద్వారంపూడి అండతో చెలరేగిన మాఫియాలి**



**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్ న్యూస్:** మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి దురాగతంతో కాకినాడ పోర్టు గుడ్ విల్ దెబ్బ తినడమే కాకుండా పోర్టుపై ఆధారపడి జీవిస్తున్న 20 వేల మంది పోర్టు కార్మికుల జీవితాలు చీకటి మయంలో పడిందని, భార్జీ ఓనర్లు, చాంబర్ ఆఫ్ కామర్స్ వ్యాపారులు దారుణంగా నష్టపోయే పరిస్థితి కాకినాడ పోర్టులో నెలకొందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆరోపించారు. గురు వారం కొండబాబు ఛాంబర్ ప్రతినిధులు బార్జ్ ఓనర్స్‌తో కలిసి పోర్టు ప్రాంతాన్ని సంద ర్శించారు. ఈ సందర్భంగా కొండబాబు మీడియాతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి స్వార్ధ ప్రయోజనం కోసం అక్రమ వ్యాపారాల కోసం కాకినాడ పోర్టును అడ్డాగా చేసుకుని దోచుకోవడం జరిగిందని, వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ద్వారంపూడి చేసిన అక్రమాల ఫలితంగా కాకినాడ పోర్ట్‌కి భారీ నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. పోర్టులు అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తే, వైకాపా ప్రభుత్వం వచ్చిన తరువాత కాకినాడ పోర్టు భూములను తాకట్టు పెట్టి వచ్చిన సొమ్ములు వాటాల రూపంలో పంచుకున్నా రని, ద్వారంపూడి అనుచరుడు షాన్ మేరైన్ అధినేత అలీషా 3100 స్కర్ యార్డ్ భూమిని లీజ్‌కు తీసుకుని సుమారు 6000 వెల స్కైర్ యార్డు భూమిని ఆక్రమిం చుకుని అక్రమ వ్యాపారం చేస్తున్నా అధికార యంత్రాం గం నిద్రలో నటించిందని తెలిపారు. కేవలం ద్వారంపూడి అండ చూసుకుని పోర్టులో అన్యాయం, అక్రమాలు హద్దు మీరిపోయాయాని అన్నారు. వాటాల పంపకాల కోసం ఒక పనిని రెండుసార్లు ప్రారంభోత్సవాలు చేసి డ్రెజ్జింగ్ పేరుతో కోట్లు నొక్కేసి అరకోరగా పూర్తి చేసినా పోర్టు అధికారి నోరు మెదపక పోవడం వెనుక ద్వారంపూడి హస్తం ఉందని తెలిపారు. తీరా డ్రెడ్జింగ్ పూర్తి చేసి నాలుగు నెలలు కాకపోయినా సముద్రంలో ఇసుక మేటలు తగిలి భార్జిల కార్యకలాపాలకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు. తక్షణమే కాకినాడ పోర్టులో జరుగుతున్న చట్ట వ్యతిరేక పనులపై పోర్టు అధికారి జోక్యం చేసుకుని ఆక్రమణకు గురైన ప్రాంతాన్ని స్వాదినం చేసుకోవాలని లేని పక్షంలో మొత్తం లీజు వసూలు చేయాలని ఆదేశించ్చారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు ఐపీలఎల్ బాబు, డాక్టర్ రామ్మూర్తి, పెనుపోతు సూర్యారావు, సంఘాన్ని సత్తిబాబు, మద్దు విజయ్, కర్రీ భద్రరావు, మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్ తదితరులు ఉన్నారు.

### జిల్లాపోలీస్ కార్యాలయంలో
### కీ.శే. అల్లూరి సీతారామ రాజు గారి
# 127వ జయంతి వేడుకలు



**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్ :** కీ.శే. అల్లూరి సీతారామ రాజు గారి 127 వ జయంతిని పురస్కరించుకొని, కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ వారి ఆధ్వర్యంలో జయంతి దినోత్సవ మును ఘనంగా నిర్వహించారు. కీ.శే. శ్రీ అల్లూరి సీతారామ రాజు 4 జూలై 1897 లో ప్రస్తుత భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జన్మించి, బ్రిటిష్ వారికి ఎదురు తిరిగి మన్యం వీరునిగా ప్రసిద్ధి చెందారని, ఆయనకు స్వాతంత్ర్య పోరాటంలో ఒక ప్రత్యేక ముద్ర, స్థానం ఉన్నట్లు తెల్పినారు. ఈ కార్యక్రమములో కాకినాడ జిల్లా ఎస్పీఎస్.సతీష్ కుమార్,ఐపీఎస్ ,తో పాటు అదనపు ఎస్పిలు ఎంజేవి భాస్కర రావు, (అడ్మిన్) డి .సత్యనారాయణ, ఏ ఆర్ మినిస్టీరియల్ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని వివాళ్ళు అర్పించారు.

# వంద కేజీల గంజాయి పట్టివేత

**రెండు కార్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం**
**ఆరుగురు ముద్దాయిలు అరెస్ట్.. వివరాలు వెల్లడించిన పోలీసులు**




**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్ :** ఒరిస్సా రాష్ట్ర సరిహద్దు ప్రాంతం నుండి తెలంగాణ రాష్ట్రానికి తరలిస్తున్న నిషేధిత గంజాయిని చింతూరు పోలీసులు పట్టుకున్న సంఘటన గురువారం జరిగింది. చింతూరు పోలీస్ స్టేషన్ ముందు వాహన తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో తెలంగాణ రిజిస్ట్రేషన్ గల రెండు కార్లు అనుమానస్పదంగా ఉండటంతో తనిఖీలు చేయగా ఆ కార్లలో 100 కేజీల గంజాయి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కార్లులలో ఉన్న నలుగురు ముద్దాయిలతో పాటు వేరే బైక్ మీద కార్లకు పైలెట్ చేస్తున్న ఇద్దరు ముద్దాయిలను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగింది అని చింతూరు పోలీసులు తెలిపారు. ముద్దాయిల వద్ద ఉన్న రూ. 1 లక్షా 40 వేల రూపాయలను సీజ్ చేసి వారివద్ద ఉన్న వాహనాలను అదుపులోకి తీసుకొని రిమాండ్ కి తరలించినట్లు వెల్లడించారు.

### నూతన కలెక్టర్‌ని
# స్వాగతించిన అర్.డి.ఓ



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నూతన కలెక్టర్ గా నియమితులైన రావిరాల మహేష్ కుమార్ ఐఏఎస్ వారిని గురువారం ఉదయం అమలాపురం పిఆర్ గెస్ట్ హౌస్ లో పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికిన జిల్లా రెవిన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు అమలాపురం ఆర్డీవో జి కేశవ వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వంగవీటి మోహన్ రంగా జయంతి



**అమలాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** వంగవీటి మోహన్ రంగా జయంతి సందర్భంగా విజయవాడలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధ, దేశం నాయకులు గంధం పల్లంరాజు, రాయపురెడ్డి రాజా తదితరులు ఉన్నారు.

### సిపిఐఎంఎల్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా
# అల్లూరి 127వ జయంతి వేడుకలు



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో సిపిఐ ఎంఎల్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా నాలుగు బొమ్మల సెంటర్, చిన్న కొండేపూడి వడ్డీల కమిటీ హాల్ సెంటర్, లక్ష్మీదేవి గుడి సెంటర్, సూర్యచంద్ర పబ్లిక్ స్కూల్ సెంటర్ నందు ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలివెల మాట్లాడుతూ 27 సంవత్సరాలకే అల్లూరి సీతారామరాజు ఉద్యమం బాట పట్టి వేలాదిమంది పేదలు, భూస్వాములు చేతిలోని భూములను పండించుకోవడానికి ఆయన బాట వేశారని అదే బాటలో సిపిఎంఎల్ పార్టీ కూడా నడుస్తూ వేలాది మందికి భూములు పంచిపెట్టడం జరిగిందన్నారు. ప్రజల కోసం ప్రాణాలర్పించిన మహా నాయకుడు అని కొనియాడారు. ఈరోజు నాయకులు దేశం కోసం కాకుండా కోట్లాది రూపాయలు ఎలా సంపాదించాలనే ధోరణిలో ఉన్నారే తప్ప ప్రజల కోసం పట్టించుకునే నాధుడే లేర న్నారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా నేను నాయకులు కోరు చున్నాను ఇప్పటికైనా మారి ప్రజల కోసం మేలు చేసే నాయకులుగా ఉండాలని కోరు తున్నానన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతి అని ఈరోజు చాలా మంది నాయ కులకు తెలియని పరిస్థితి ఉందన్నారు. ఆరోజు ఆయన దేశం కోసం పోరాడకపోతే ఈరోజు మన దేశం మన చేతుల్లో ఉండేది కాదన్నారు మన దేశాన్ని మనం కాపాడుకొని ముఖ్యంగా యువతను మంచి మార్గంలో నడిపిస్తూ అల్లూరి సీతారామరాజు లాగా పోరాటం పటిమ కనుపరిచేటట్లు చేయాలన్నారు. యువత మంచి ఆలోచనలతో ఉండాలని దేశానికి సేవ చేయాలని కోరారు. సిపిఐ ఎంఎల్ పార్టీ తరఫున మా ప్రాణం ఉన్నంతవరకు ప్రజలకు న్యాయం చేస్తామని ఎక్కడైతే పేదవారు భూమి లేకుండా ఉన్నారో పేద వారి భుక్తి కోసం, భూమి కోసం, విముక్తి కోసం ,ప్రాణం ఉన్నంత వరకు పోరాటం చేస్తామని అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా మీడియా పూర్వకంగా తెలియ ప్రజలకు తెలియచేస్తున్ననన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పలివెల జ్యోతి, జిల్లా కమిటీ సభ్యులు నందమూరి చిట్టి స్వామి, సిపిఎం ఎల్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్ధి నాగరాజు, చిన్న కొండేపూడి గ్రామానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

### అమలాపురం లైన్స్ క్లబ్ నూతన
# అధ్యక్షులుగా రవణం వేణు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం లైన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా నియమితులైనా రవణం వేణు మాకు అత్యంత ఆప్తులు సేవా తత్పురులు రవణం వేణుకి కార్యదర్శిగా డా" మద్దెల వెంకటేశ్వర రావు కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియచేస్తూ మీరు మరిన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగాలని ఆజాద్ ఫౌండేషన్ అద్యక్షులు నాగ సుధా కొండా కోరారు.

### సీతానగరం మండలం లంకూరు గ్రామంలో
# ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పర్యటన

**డయేరియా బాధితులకు మెరుగైన వైద్య అందించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు**



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం లంకూరు గ్రామంలో డయేరియా బాధితులను ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ గురువారం పరామర్శించారు. రోగులను వారి ఇళ్ల వద్దకు వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు విజృంభించే సమయం కాబట్టి ప్రజ లందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు పరిసరాల పరిశుభ్రత, ఆహార పదార్థాల పరిశుభ్రత పాటించాలని పేర్కొన్నారు. రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి, సీతానగరంలోని శశికళ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డయేరియా బాధితులను ఎమ్మెల్యే బలరామకృష్ణ పరామర్శించారు. వారికి అందుతున్న వైద్య సేవలపై వైద్యులతో మాట్లాడారు. బాధితులందరికీ మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రజలంతా అత్యంత జాగ్రత్తతో ఉండాలని, నాణ్యమైన ఆహార పదార్థాలను తీసుకోవాలని తెలిపారు. మంచినీటిని కాచి వడపోసుకుని తాగాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా చూసుకోవాలన్నారు. వైద్యులు, ఆరోగ్య నిపుణుల సలహా మేరకు కాచి వడపోసిన నీటిని మాత్రమే ప్రతి ఒక్కరు తాగాలని ఎమ్మెల్యే బలరామకృష్ణ కోరారు.

### కారు వేగంగా వచ్చి సూర్యనారాయణను వెనుక నుండి బలంగా
# ఢీకొనడంతో ప్రమాదంలో వ్యక్తి మృతి



**కొత్తపేట ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆలమూరు మండలంలోని మూలస్థాన అగ్రహారం 216(ఏ)నెంబర్ గల జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన రేలంగి సూర్యనారాయణ (60) అనే వ్యక్తి అక్కడికి అక్కడే మృతి చెందారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం సూర్యనారాయణ పువ్వులు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉంటారని,ఎప్పటిలాగే జొన్నాడ గ్రామంలో తన పనిని ముగించుకుని సైకిల్ పై ఇంటికి తిరిగి వెళ్లే తరుణంలో ఈ ప్రమాదం చోటు చేసుకుందని, రావులపాలెం వైపు నుండి రాజమహేంద్రవరం వైపుగా వెళ్తున్న కారు వాహనం వేగంగా వచ్చి సూర్యనారాయణను వెనుక నుండి బలంగా ఢీకొనడంతో రక్తపు గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందరన్నారు.ఇంటి పెద్ద మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమన్నీరవుతున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీను నాయక్ తెలిపారు. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న హైవే పోలీస్,నేషనల్ హైవే పెట్రోలింగ్ సిబ్బంది కలిసి ట్రాఫిక్‌ను నియంత్రించారు.

### ప్రభుత్వ గుర్తింపు ఉన్న పాఠశాలల్లో మాత్రమే
# తమ పిల్లలను చేర్పించాలి

**కొత్తపేట ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆత్రేయపురం మండలంలో 2024-2025 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ గుర్తింపు ఉన్న ప్రయివేట్ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాల లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని మండల విద్యాశాఖాధికారి 1 పి.వి.ప్రసాదరావు హెచ్చరించారు.ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో విద్యార్థులకు గాలి,వెలుతురు, త్రాగునీరు,పరిశుభ్రమైన టాయిలెట్లు,ఇతర మౌలిక సదుపాయాలు ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.నిబంధనలకు లోబడి,విద్యార్థుల ప్రవేశాలు చేయాలన్నారు.ప్రయివేట్ పాఠశాలల్లో తగిన అర్హత కలిగి, బోధనానుభవం ఉన్న వారిని మాత్రమే ఉపాధ్యాయులుగా నియమించుకోవాలన్నారు. ప్రభుత్వ గుర్తింపు ఉన్న పాఠశాలల్లో మాత్రమే తమ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. 2024-2025 విద్యా సంవత్సరానికి ఆత్రేయపురం మండలంలో ప్రభుత్వ గుర్తింపు ఉన్న ప్రయివేట్ పాఠశాలలు ఈ విధంగా ఉన్నాయి 1).లిటిల్ ఫ్లవర్ స్కూల్,పేరవరం. (1 నుండి5 తరగతులు) 2) శ్రీ సత్య యు.పి.స్కూల్ (1 నుండి 7 తరగతులు) రాజవరం 3) అక్షర శ్రీ స్కూల్, (1నుండి 5 తరగతులు)ర్యాలీ. 4).మహర్షి విద్యానికేతన్ స్కూల్(1నుండి10తరగతులు) ఆత్రేయపురం 5)ఆదిత్య స్కూల్, (1నుండి10 తరగతులు) అంకంపాలెం (ఈ విద్యా సంవత్సరం ఈ పాఠశాలకు 10వ తరగతికి ఓపెన్ పర్మిషన్ లభించింది. 6.సాంగ్ ఆఫ్ జాయ్ యు.పి.స్కూల్ (1 నుండి 7 తరగతులు) ర్యాలీ, 7 ఉషా హై స్కూల్ (1 నుండి 10 తరగతులు)ర్యాలీ.8.శివ శివానీ స్కూల్(1నుండి10 తరగతులు) అంకంపాలెం. 9 శ్రీ నక్షత్ర హైస్కూల్ (1 నుండి 10 తరగతులు(సి.బి.ఎస్.ఈ.) మెర్లపాలెం. 10.గౌతమ్ విద్యానికేతన్ యు.పి. స్కూల్ (1 నుండి 7 తరగతులు) వద్దిపర్రు.ఈ విద్యా సంవత్సరం ఈ పాఠశాలకు ఓపెన్ పర్మిషన్ లభించింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు కల్గి ఉన్న అన్ని పాఠశాలలు ఎస్.సి.ఈ.ఆర్.టీ ముద్రించిన పాఠ్య పుస్తకాలు సిలబస్ ను తప్పని సరిగా అనుసరించాలన్నారు.

# అన్ని వర్గాల్లో తరగని ఆదరణ రంగా సొంతం



**మండపేట విశ్వం వాయిస్ :** అన్ని వర్గాల్లో వంగవీటి చెరగని ఆదరణ సొంతం చేసుకున్నారని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. దివంగత వంగవీటి మోహన రంగా 77వ జయంతి సందర్భంగా గురువారం మండపేట కరాచి సెంటర్ లో ఉన్న రంగా విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ కాపు నాయకులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ కులాలు మతాలతో సంబంధం లేకుండా బడుగు బలహీన వర్గాలకు అన్యాయం ఎక్కడ జరిగినా ఆయన అక్కడ ప్రత్యక్షమై వారి వెంట దన్నుగా ఉండి వారికి న్యాయం చేకూరే వరకు పోరాటాలు చేసిన ధన్యజీవి రంగాన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు లో రంగా కుమారుడు వంగవీటి రాధా కృషి వెలకట్టలేనిదన్నారు. ప్రతీ ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచెయ్యాల్సిన భాధ్యత అందరిపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, గుండు తాతరాజు, సాధనాల చక్రఫాణి, మామిడాల మనోకృష్ణ, చింతలపూడి సత్తిబాబు, పడాల పూస, కురసా సత్యనారాయణ, సుంకర మణి, శెట్టి రవి, మచ్చా నాగు, చింతల శ్రీను, పుచ్చకాయల సత్యనారాయణ, కురసాల వీరవెంకట సత్యనారాయణ, పెదపాటి సత్తిబాబు, పాలచర్ల శిరీష్, గనిశెట్టి వెంకటేశ్వర్లు, గనిశెట్టి వీర్రాజు, మల్లిపూడి గణేష్, శిరంగి ఈశ్వరరావు, అధికారి శ్రీనివాస్, కొవ్వాడ అప్పన్నబాబు, తదితర్లు పాల్గొన్నారు.

### పేదల కొరకు రంగా చేసిన కృషిని గుర్తు చేసుకోవలి ఘనంగా

# వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలు

**పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సత్యానందరావు**



కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్ : దివంగత వంగవీటి మోహనరంగా జయంతిని కొత్తపేట మండలం వాడపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సెంటర్లోని రంగా విగ్రహానికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పేదల కొరకు రంగా చేసిన కృషిని గుర్తు చేసుకోవడం జరిగిందనీ తెలియజేశారు.

# మూగబోయిన ఏపీ ఫైబర్ నెట్ సేవలు

**పట్టించుకోని అధికారులు : ప్రభుత్వానికి చెడ్డ పేరు కోసం వేచి చూస్తున్న గత ప్రభుత్వ సేవకులు**

**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న ఏపీ ఫైబర్ నెట్ సేవలు మూగ బోయాయి. అమలాపురంలో గత రెండు రోజుల నుండి ఏపీ ఫైబర్ నెట్ సేవలు పూర్తిగా నిలిచిపో యాయి. దాంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్క్ ఫర్ హోమ్ విధులు నిర్వర్తించే ఉద్యోగులు ఒత్తిడితో ఆందోళనకు గురవుతున్నారు. అయినా సరే అధికారులు పట్టించుకోవడం లేదు. వినియోగదారుల సైతం ఏపీ ఫైబర్ నెట్ అధికారులకు ఫోన్లు చేసినప్పటికీ పెడ చెవిన పెడుతున్నారు. అమలాపురం మండలంలోని పేరూరు, రోళ్లపాలెం, చిందాడగరువు తదితర గ్రామాల్లో గత రెండు రోజుల నుండి ఏపీ ఫైబర్ నెట్ సేవలు స్తంభించిపోయాయి. ప్రతీ నెల బిల్లులు వసూలు చేసేటప్పుడు ఎందుకు సేవలను నిలిపేసారంటూ వియోగదారులు ప్రశ్నిస్తున్నారు. ఒక్కరోజు ఆలస్యమైతే చాలు ఏపీ ఫైబర్ నెట్ సేవలను బంద్ చేసే అధికారులు గత రెండు రోజుల నుండి సేవల నిలిచిపోయిన ఎందుకు స్పందించడం లేదంటూ ఘాటైన అస్త్రాలు సంధిస్తున్నారు. ఏపీ ఫైబర్ నెట్ సేవలను సక్రమంగా వినియోగదారులకు అందించకపోవడం వల్లే ప్రజలు ప్రైవేట్ సేవలకు జారుకుంటున్నారు. ఈ అధికారుల తీరు చూస్తుంటే ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువచ్చేలా కనిపిస్తుందంటూ పలువురు సెటైర్లు వేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఏపీ ఫైబర్ నెట్ సేవలు వెంటనే అందుబాటులోకి వచ్చేలా తక్షణ చర్యలు తీసుకోవాలంటూ వినియోగదారులు కోరుతున్నారు. లేదంటే ప్రజాప్రతినిధుల, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని చెబుతున్నారు.

### ఉచిత ఇసుక పాలసీ పేదవాడికి ఇస్తున్నందుకు

# రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

త్వరలో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి కార్మికులకు రావాల్సిన నిధులను విడుదల చేయాలి

ప్రతి కార్మికునికి ఈఎస్ఐ కల్పించాలి

కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్ సదుపాయం అమలు చెయ్యాలి

కార్మిక శాఖ నుంచి ఓబిసి కార్డులు మంజూరు రెన్యూవల్స్ కార్మికులు వినియోగించుకోవాలి

ఎలక్ట్రికల్ సోదరుల సర్వసభ్య సమావేశం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం స్థానిక విక్ర మహాల నందు ఎలక్ట్రికల్ సోదరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇటీవల మరణించిన మా యూనియన్ సభ్యుడు యలమకా యల వెంకటరమణకి యూనియన్ తరపున తీవ్ర సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ వారి కుటుంబానికి ఓదార్పు తెలిపారు. అనంతరం ఇటీవల ప్రమాదం జరిగిన వ్యక్తి కొండపల్లి సూర్యచంద్రరావు కి యూనియన్ తరపున 25 కేజీల బియ్యం బస్తా నెలకు సరిపడ కిరాణ నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. ప్రతి నెల యూనియన్ లో ఉన్నటువంటి సభ్యులు మీ యొక్క నెలవారి చందాలు కచ్చితంగా కట్టిన వారికి మాత్రమే వెసులుబాటు యూనియన్ నుంచి ఉంటుందని ఈ సందర్భంగా ప్రెసిడెంట్ బొజ్జ రామకృష్ణ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో లేబర్ డిపార్ట్మెంట్ నుంచి సర్కిల్ టు కార్తీక్,సర్కిల్ వన్ లేబర్ ఆఫీసర్ జనిమా సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మిక శాఖ నుండి బిఓసి కార్డులు మరియు రెన్యువల్స్ చేయించుకోవాల్సిందిగా సభ్యులందరికీ తెలియజేయడమైనది, రాబోయే రోజుల్లో ప్రభుత్వ పథకాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత చొరవ చూపిస్తుందని తెలియజేసినారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మరియు వారి యొక్క టీం కి ప్రత్యేక అభినందనలు తెలియజేసుకుంటూ...భవన నిర్మాణ కార్మికుల వ్యవస్థను నిర్వీర్యం చేయకుండా ఇసుక విధానంలో ఎన్నికల్లో ఇచ్చిన హామి ప్రకారం కార్మికులకు అందుబాటులో ఉచిత ఇసుక ఇస్తున్నందుకుగాను వారికి గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ తరపున అభినందనలు తెలియజేస్తూ.. అలాగే తొందరలో సంక్షేమ బోర్డును కూడా ప్రక్షాళన చేసి కార్మికులందరికీ వారికి రావలసిన బెనిఫిట్స్ కార్మిక శాఖ ద్వారా తక్షణం విడుదలయ్యేలాగా మ్యారేజ్ స్కీమ్ గాని డెలివరీ స్కీమ్ గాని ఈ యాక్సిడెంట్ అయినచో అవయవాలు కోల్పోయిన వారికి ఆర్థిక సహాయం సహజ మరణం ఆర్థిక సహాయం యాక్సిడెంట్లో మరణించిన వారికి ఆర్థిక సహాయం నేషనల్ అకాడమీ కోర్సులో ట్రైనింగ్ విధానం మరియు టూల్ కిట్స్ కార్మికులకు అందజేయడం, అలాగే కార్మికులందరికీ కూడా ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్ విధానం అమలు చేయాలని, అలాగే గతంలో ఉన్నటువంటి కార్మికులు లేబర్ కార్డు కోసం బ్యాంకు చుట్టూ పడిగాపులు కాస్తు ఈ యొక్క చలన తీయడం రెన్యువల్స్ కి చలన తీయడం కార్మికుడు పడిన వేదన ఆవేదన అంతా ఇంతా కాదు ఇకనైనా కార్మిక శాఖ ద్వారా ఆన్లైన్లో ఈ యొక్క చలనను కట్టి త్వరితగా వచ్చే విధముగా కార్డులు వచ్చేలాగా రెన్యువల్స్ సక్రమంగా చేసుకుని లాగా ఏర్పాటు చేయాలని అలాగే రాజమహేంద్రవరంలో క్వారీ మార్కెట్ వద్ద ఉన్న షెల్టర్ విధానాన్ని రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యులు నందమూరి పురందేశ్వరి,రాజమహేంద్రవరం అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కి భవన నిర్మాణ కార్మిక సంఘాల సమైక్య తరపున ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తూ మా కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని అలాగే కార్మికులకు కులము గాని మతము గాని రాజకీయం గానీ ఉండదని ఎవరు మేలు చేస్తే వారి దగ్గరకే మేము అంటూ వస్తూ ఉన్నాము కానీ మా సమస్య కార్మికుల శ్రేయస్సు కొరకు మాత్రమే కానీ ఎవరు వ్యక్తిగతంగా సమస్య కాదని కాబట్టి ప్రజా ప్రతినిధులు అధికారులు మా సమస్యను పరిగణలో తీసుకొని మాకు న్యాయం చేస్తారని వేయి కళ్ళతో ఎదురు చూస్తూ ఉన్నాము. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎడ్ల సూర్యచంద్రరావు, గౌరవ సలహాదారులు కాకి రవిబాబు, గౌరవ సలహాదారులు బోరా వెంకట గోపాలకృష్ణారెడ్డి, ప్రెసిడెంట్ బొజ్జ రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ వీరవల్లి గంగాచార్యులు,శేఖర్ ప్రసన్న కుమార్ , పోలిపల్లి విజయ్ కుమార్ మరియు ఎలక్ట్రికల్ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### మాకు వెంకన్న దేవస్థానం

# చైర్మన్ కావాలి



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం బిజెపి పట్టణ అధ్యక్షులు న్యాయవాది వెంపరాల భాస్కర్ శాస్త్రి అమలాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ తనకు ఇవ్వవలసిందిగా పార్టీ నాయకులతో కలిసి అమలాపురం శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు ను, బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావులను కలిసి వినతి పత్రం అందించారు.

### నూతన కలెక్టర్ను కలిసిన

# ఛాంబర్ సభ్యులు



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నూతన కలెక్టర్గా భాద్యతలు చేపట్టిన ఆర్.మహేష్ కుమార్ను ది.అసోసియేషన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ ఆధ్వ ర్యంలో.. సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ కార్యదర్శి యెందూరి నాగబాబు, కుప్పాల రామకృష్ణ, అడపా వెంకటేశ్వరరావు, యర్రా సతీష్, దండుమేను రూపేష్, కట్టోజు సన్నాయిదాసు తదితరులు పాల్గొన్నారు.

### ఏడిద సీతానగరంలో

# అల్లూరి జయంతి వేడుకలు



**మండపేట, విశ్వం వాయిస్ :** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు నేటి తరాలకు స్ఫూర్తి ప్రదాత అని ఏడిద సీతానగరం శ్రీ కోదండరామ క్షత్రియ సేవా సమితి సభ్యులు పేర్కొ న్నారు. మండపేట మండ లం ఏడిద సీతానగరంలో క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ పరిషత్ సభ్యులు మాజీ ఎంపీటీసీ పెన్మత్స రమేష్ రాజు, మాజీ సర్పంచ్ మదునూరి రంగరాజు, పెన్మత్స సత్యనారాయణ రాజు, నంబూరి సుబ్బరాజు, సాగిరాజు సురేంద్రవర్మ, అయినంపూడి నాగరాజు, చామంతిపూడి వీర్రాజు, పాతపాటి సత్యనారా యణరాజు తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ యోధుడు అల్లూరి

**మండపేట పురపాలక సంఘం చైర్మన్ దుర్గా రాణి**



**మండపేట, విశ్వంవాయిస్ :** బ్రిటిష్ పాలకులకు వ్యతిరే కంగా ఉద్యమించిన విప్లవ యోధుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఆదర్శమని మండపేట పురపాలక సంఘం ఛైర్మన్ పతీవాద నూక దుర్గా రాణి పేర్కొన్నారు. అల్లూరి జయంతి వేడు కలు మండపేట పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ బి రాము ఆధ్వ ర్యంలో గురువారం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ పతివాద నూక దుర్గారాణి పాల్గొని అల్లూరి సీతారామ రాజు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమించిన విప్లవ యోధుడు అని ఆయన చేసిన సేవలను మరువలేనివని పేర్కొన్నారు. నేటి తరం యువత సీతారామరాజు ను స్ఫూర్తిదాయకంగా తీసు కోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ తాతపూడికనకరాజు, కార్యాలయం సిబ్బంది, కౌన్సి లర్ మందపల్లి రవి కుమార్,వైసీపీ నాయకులు ఎర్రగుంట అయ్యప్ప, జొన్నపల్లి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

### అల్లూరి స్ఫూర్తితో

# ఎపికి ప్రత్యేక హొదా సాధించాలి



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్కు ప్రత్యేక హొదాతో పాటు విభజన చట్టంలోని హామీలను నేరవేర్చేందుకు కృషిచేయాలని ఎన్డీఎ కూటమి ప్రభుత్వానికి పలు రాజకీయ పార్టీల నాయకులు విజ్ఞప్తి చేసారు. ది రాజమండ్రి ప్రెస్క్లబ్లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఆల్ ఇండియా జైహింద్ పార్టీ వ్యవస్థాపక ఫౌండర్ ఎస్.దశరథరామిరెడ్డి, ప్రత్యేక హొదా జాయింట్ యాక్షన్ కమిటీ స్టేట్ కన్వీనర్ మర్రి రాజా శ్రీనివాసరావు, రాజమహేంద్రవరం రూరల్ నుంచి జై భారత్ నేషనల్ పార్టీ తరపున పోటీచేసిన మన్నవ రఘురాం మాట్లాడారు. ముందుగా అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు సాయుధ పోరాటం అనివార్యమని భావించి మన్యంలో ఉండే గిరిజనుల సాయంతో రవికాంచని బ్రిటీష్ సామ్రాజ్యవాద ప్రభుత్వాన్ని అల్లూరి ముప్పతిప్పలు పెట్టారన్నారు. చివరికి ఆయనను మనవారే బ్రిటీషర్లకు పట్టించి కాల్చి చంపేయడానికి కారకులయ్యారన్నారు. ఆయన చేసిన పోరాటాన్ని నేడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఎ కూటమి ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసి ప్రత్యేక హొదా సాధించాలని డిమాండ్ చేసారు. గత ప్రభుత్వం 25 మంది ఎంపీలను గెలిపించండి ప్రత్యేక హొదా తెస్తామని ప్రజల్ని తీవ్రంగా మోసం చేసిందని ధ్వజమత్తారు. ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన ఎంపీల అవసరం కేంద్ర ప్రభుత్వానికి ఉన్నందున ప్రత్యేక హొదా, విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేయాలని కోరారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్కుమార్ ఎన్డీఎ కూటమిలో ఉంటూ అక్కడ అసెంబ్లీలో ఆ రాష్ట్రానికి ప్రత్యేక హొదా ఇవ్వాలని తీర్మానం చేయించారన్నారు. ఇక్కడ కూడా అదే విధంగా తీర్మానం చేసి ఎన్డీఎ కూటమికి తలొగ్గకుండా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రానికి ప్రత్యేక హొదా తేకపోతే జాతీయ రహదారుల సంస్థకు చెల్లించే టోల్ ట్యాక్స్ కట్టవద్దని ప్రజలకు పిలుపు నిస్తామని వెల్లడిరచారు. రాష్ట్రంలో అన్ని ప్రజా సంఘాలు, విద్యార్థి, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలను కలుపుకుని ప్రత్యేక హొదా సాధనకై పోరాటం చేయడానికి సిద్ధమని ప్రకటించారు.

# వైఎంవీఏ ఆధ్వర్యాన రోశయ్య జయంతి

**వృద్ధులకు, పెన్షన్లు కిరాణా సామాన్లు పంపిణీ**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** ఆర్యవైశ్య కురు వృద్ధుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య 91వ జయంతి కార్యక్రమాన్ని స్థానిక వైఎంవిఎ హాలులో యంగ్ మేన్స్ వైశ్య అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం నిర్వ హించారు. ఈసందర్భంగా రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ముఖ్య అతిధిగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ మద్దుల మురళీకృష్ణ విచ్చేసారు. ఆర్థిక మంత్రిగా పలువురు ముఖ్యమంత్రుల దగ్గర పనిచేసి, తన సమర్థత చాటుకున్న రోశయ్య ముఖ్యమంత్రిగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు బాటలు వేశారని, తమిళనాడు గవర్నర్ గా సేవలు అందించి, సూర్తిగా నిలిచారని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా వృద్ధులకు పించన్లు అలాగే రూ 50,000/- విలువచేసే కిరాణా సామన్లు పంపిణీ చేసి,అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో వైఎంవిఎ మాజీ అధ్యక్షులు యిన్నమూరి రాంబాబు, పందిరి వీరభద్రస్వామి, వైశ్యా హాస్టల్ అధ్యక్షులు కోట్ల కనకేశ్వరరావు, అధ్యక్షులు కోడూరి శేషగిరిరావు, సెక్రటరీ నాళం లోక విశ్వకళ్యాణ్ ,సభ్యులు పెంటపాటి సుభాష్, మద్దుల సోమేష్, మద్దుల శ్రీనివాస్, కొనెగొళ్ళ రవికుమార్, తొంటెపు శ్రీనివాస్, బాలనాగు సాయి, బొండాడ ప్రభాత్, మద్దుల చైతన్య, నాళం చైతన్య, తొంటేపు సందీప్, బత్తుల సిద్ధార్థ, సత్యవరపు గుప్తా, చక్క రాంబాబు కూర్మం మురళికృష్ణ, కొల్లేపర విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### కాపు సంఘం ఆధ్వర్యంలో

# వంగవీటి రంగా జయంతి



**మండపేట, విశ్వంవాయిస్ :** వంగవీటి మోహనరంగా స్ఫూర్తిని కొనసాగించాలని మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి అన్నారు. దివంగత వంగవీటి రంగా 77వ జయంతిని మండపేట కాపు అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కాపు అభ్యుదయ సంఘం అధ్యక్షులు జిన్నూరి సాయిబాబా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ దుర్గారాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వాణీమహల్ కరాచీ జంక్షన్ వద్ద రంగా విగ్రహానికి చైర్ పర్సన్ దుర్గారాణి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తొలుత కాపు కళ్యాణ మండపంలో రంగా చిత్రం పటనికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో సాధనాల శివ భగవాన్, బెవర వీరబాబు,దూలం నాగేశ్వరరావు, శెట్టి నాగేశ్వరావు,గోకర కొండ భీమరాజు, సిద్దిరెడ్డి సూర్యారావు, కర్రి రాము, అధికారి శ్రీనివాస్, యాళ్ళ శ్రీనివాస్, కౌన్సిలర్ మెండు బాపిరాజు, జొన్నపల్లి సత్తిబాబు, శిరంగు శ్రీనివాస్, అధికారి కోట శ్రీనివాస్, కోళ్ళ శ్రీనివాస్, గోకర కొండ ప్రసాద్, లంక రాము తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విప్లవ వీరుడు అల్లూరి 127వ జయంతి



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలా డించిన మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామ రాజు 127వ జయంతి కోరుకొండలో ఘనంగా నిర్వహించారు. గురు వారం అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి కోరుకొండ సర్పంచ్ కర్రి లక్ష్మీసరోజ గణేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో హేమ సుందర్ రావు ఆధ్వర్యంలో అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమ సుందర్ రావ్ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, బ్రిటిష్ వారి వెన్నులో దడ పుట్టించి స్వాతంత్ర ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో సూపరెంటెంట్ పి కృష్ణమూర్తి, ఎంఈఓ టి కుశలోవ దొర, సిబ్బంది, గుత్తుర్తి రవి, పరస శ్రీను, పచారి నరసింహమూర్తి, సుంకర శ్రీను, దాచేటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంగా జయంతి
# నేతల ఘన నివాళి



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** కాపు నేత వంగవీటి మోహన రంగా జయంతి సందర్భంగా.. బుధవారం అమలాపురంలో వివిధ పార్టీల నేతలంతా కలసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంగా 74వ జయంతి సందర్భంగా.. స్థానిక నల్లవంతెన వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన అందించిన సేవలను స్మరించు కున్నారు. పార్టీ లకి అతీతంగా నేతలంతా జోహార్ మోహన్ రంగా అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ పార్టీ నాయకులు వంటెద్దు బాబి, కుడుపూడి శ్రీను, యార్లగడ్డ రవీంద్ర, పేరి శర్మ, జనసేన నాయకులు నల్లా అజయ్, నల్లా సంజయ్, కోటిపల్లి బాపన్న, కల్వకొలను చిన్నా వైఎస్ఆర్సిపి నాయకులు జక్కంపూడి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటిష్ సామ్రాజ్యం అనే మహా శక్తిని ఢీకొన్నవ్యక్తి
# మన్యం వీరుడు అల్లూరి 127వ జయంతి



**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** బ్రిటిష్ పాలకులను ఎదిరించి సాయుధ పోరాటం చేసిన మన్యం ప్రాంత విప్లవ వీరుడు అల్లూరి.భారతీయ జనతా పార్టీ కొత్తపేట నియోజక వర్గం మండక అధ్యక్షులు పాలాటి మాధవస్వామి ఆధ్వర్యంలో కొత్తపేట లో జరిగిన కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సబ్యులు పాలూరి సత్యానందం విచ్చేసి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అల్లూరి సీతారామరాజు 4జూలై 1897లో జన్మించారు భారత స్వతంత్ర చరిత్రలో ఒక మహో జ్వల శక్తి ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి దాని కొరకే కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు నిరుపేదలు అమాయకులు అయిన అనుచరులతో చాలా పరిమిత వనరులతో బ్రిటిష్ సామ్రాజ్యం అనే మహా శక్తిని ఢీకొన్నవ్యక్తి అల్లూరి అటువంటి మహానుభావులను స్మరించుకోవాలసిన ఆవశ్యకత ఎంతో ఉందనీ పాలూరి అన్నారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయులు,సలాది వెంకటరమణ తదితరాలు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు వంగవీటి మోహన్ రంగ
# 77వ జయంతి



**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** కొత్తపేట మండలం వాడపాలెంలో స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి మండల బిజెపి అధ్యక్షులు పాలాటి మాధవస్వామి ఆధ్వర్యంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రంగా శాసనసభ్యులు గా ఉన్న సమయంలో పేద ప్రజల కోసం ఎంతో శ్రమించే వారిని ఆయన మరణించి ఇన్ని సంవత్సరాలైనా నేటికీ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా ఉన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టి.ఆంజనేయులు సలాది వెంకటస్వామి నాయుడు బిజెపి నాయ కులు కార్యకర్తలు రంగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జిసిసి గోదాంను తనిఖీ చేసిన
# జిల్లా జాయింట్ కలెక్టర్



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్ :** చింతూరు డివిజన్ కేంద్రంలో ఉన్న జీసీసీ ఏం ఎల్ ఎస్ పాయింట్ ను గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ఠ ఆకస్మికంగా తనిఖీ చేశారు.గోదాం కి సంబంధించిన పలు రికార్డు లను పరిశీలించారు.రానున్న వరదల సమయంలో అప్రమత్తంగా ఉండాలని సరిపడా స్టాక్ ను బఫ్ఫర్ స్టాక్ ను ముందుగానే తరలించి నిల్వ ఉంచాలని సిబ్బందికి సూచించారు.గోదాం నిర్వహణ సక్రమంగా ఉండాలని లేని యెడల చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# అల్లూరి 127వ జయంతి వేడుకలు

## తెగువ పోరాట పటిమ నుంచి స్ఫూర్తి పొందాలి
## అల్లూరి జన్మదిన వేడుకల్లో పాల్గొనడం అదృష్టం : పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్వతంత్రం నా జన్మ హక్కు అని ఆచరణలో చూపిన వ్యక్తి అల్లూరి సదా ప్రాతః స్మరణీయుడు అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. అటువంటి మహనీయుల నుంచి స్ఫూర్తి పొందడం ద్వారా రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. గురువారం ఉదయం స్థానిక గోదావరి బండ్ పై ఉన్న అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి కలెక్టర్ ప్రశాంతి, శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బల రామకృష్ణ తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలకు హాజరైన ప్రతీ ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ వేడుకలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి వేడుకలుగా జరిపించాలని నిర్ణయం తీసుకోవడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లకి ప్రత్యేక కృతజ్ఞతలు వ్యక్తం చేస్తూ, కృత్ఞతలు తెలిపారు. భారతదేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్య లు లేని సమయంలో దేశా స్వతంత్రం కోసం పోరాడిన ఎందరో పోరాట యోధులలో అగ్రగణ్యుడు అల్లూరి అన్నారు. ఈ నెల నాది, ఈ భూమి నాది అని పోరాడి స్వాతంత్ర పోరాట స్ఫూర్తి తీసుకుని వొచ్చిన గొప్ప వ్యక్తి అన్నారు. స్వతంత్రం నా జన్మ హక్కు అని ఆచరణలో చూపిన వ్యక్తి అల్లూరి అన్నారు. అతివాదం ఉండాలని సాయుధ పోరాట కు చైతన్యం తీసుకుని, ప్రాతః స్మరణీయుడు అల్లూరి అన్నారు. అదే స్ఫూర్తి ని ముందుకు తీసుకుని వెళ్లే గొప్ప సంకల్పంతో , రాష్ట్ర అభివృద్ధి కోసం మనందరం పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అల్లూరి తెగువ పోరాట పటిమ నుంచి యువత స్ఫూర్తి స్ఫూర్తి పొందాలని పిలుపు నిచ్చారు. అల్లూరి జన్మదిన వేడుకల్లో పాల్గొనడం అదృష్టం గా మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, అల్లూరి సీతారామ రాజు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు గొప్ప స్ఫూర్తి వంతమైన రోజు అన్నారు. ఆక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి జయంతి రాష్ట్ర వేడుకగా జరిపించడం అభినందనీయం అన్నారు. అల్లూరితో ఈ ప్రాంతం వాసులకు ప్రత్యేక అనుబంధం ఉండడం ఒక అదృష్టం అన్నారు. భీమవరం లో 125 వ అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యారు. ఆయన స్ఫూర్తి భవిష్యత్తు కు తీసుకుని వెళ్లే బాధ్యత మనందరిపై ఉందన్నారు. శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, బ్రిటిష్ వారి గుండెల్లో నిద్రపోయిన వ్యక్తి అల్లూరి మన ప్రాంతం వ్యక్తి అన్నారు. సాయుధ పోరాటం ద్వారా స్వాతంత్ర్యం సాధ్యం అని నమ్మి ప్రాణాలు అర్పించిన గొప్ప స్వాతంత్ర్య పోరాట యోధుడు అల్లూరి సదా స్మరణీయుడు అన్నారు. అల్లూరి జీవిత చరిత్రను అందరికీ తెలియ చేసిన స్వర్గీయ పడాల రామారావు, ఆయన కుమార్డు వీరభద్ర రావులను స్మరించుకోవడం సముచితం అన్నారు. బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ, అల్లూరి పోరాట స్ఫూర్తి భవిష్యత్తు తరాలకు అందించే విధంగా జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ, ఆయనకు ఘన నివాళి అర్పించడం జరిగిందన్నారు. మునిసిపల్ కమీషనర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ, అల్లూరి జీవిత చరిత్ర నుంచి ఎంతో నేర్చుకోవలసి ఉందన్నారు. రాష్ట్ర స్వాతంత్ర్య పోరాట చరిత్రలో పప్రథంగా వినిపించే పేరు అల్లూరి అన్నారు. శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ , మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్, ఆర్డీవో ఏ. చైత్ర వర్షిణి, టూరిజం జాయింట్ డైరెక్టర్ వి. స్వామీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టును ఏ.టీ.ఎంలా వాడుకున్న ప్రభుత్వాలు

## డబుల్ డయాఫ్రమ్ వాల్ నిర్మించకపోతే భవిష్యత్తులో ప్రమాదం
## ఖర్చు తగ్గించడం కోసం చూస్తే 40 లక్షల ప్రాణాలు గాలిలో దీపాల మారుతాయి



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** పోలవరం ఆంధ్రప్రదేశ్ కు జీవనాడి, ప్రపంచంలో అతిపెద్ద లోతైన పోలవరం ప్రాజెక్టును ప్రభుత్వంలోని పెద్దలు ఏ.టి.ఎం లా వాడుకున్నారని మాజీ ఎంపీ జి.వి.హర్ష కుమార్ అన్నారు.గురువారం రాజమహేంద్ర వరం లోని రాజీవ్ గాంధీ డిగ్రీ కాలేజీ ప్రెస్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని ప్రాజెక్టులు రాతి పొరలపై నిర్మించారని తెలిపారు. 1964 లోనే నాగార్జునసాగర్ డ్యాం నిర్మించి విజయం సాధించామని తెలిపారు. డ్యాములు పూర్తిగా కాంగ్రెస్ పార్టీ నిర్విరామంగా నిర్మించిందని వివరించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు కుడి ఎడమ కాలువల ద్వారా లక్షలాది ఎకరాలకు నీరు అందిస్తుందని తెలిపారు. గోదావరి నదిపై ధవళేశ్వరంలో ప్రాజెక్టు నిర్మించి అనంతరం ఆనకట్ట ( బ్యారేజ్ ) కట్టారని తెలిపారు.ఈ ఆనకట్ట ద్వారా తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలకు త్రాగు సాగునీరు అందించడంతో పాటు విశాఖ జిల్లాకు మద్రాస్ రాష్ట్రానికి నీళ్లు అందిస్తున్నారని తెలిపారు. 1990లో వడ్డీ వీరభద్రరావు పోలవరం ప్రాజెక్టు కట్టాలని ఉద్యమం చేశారని తెలిపారు. 2004లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పోలవరం ప్రాజెక్టుకు అంకురార్పణం చేశారని అన్నారు 2005లో ఆయన ప్రాజెక్టు ను కాంట్రాక్టర్లకు ముందుగా నగదు చెల్లించి పనులు చేపట్టే కార్యక్రమం చేపట్టారని అన్నారు 2014లో రాష్ట్రం విడిపోవడంతో కాలువల నిర్మాణ సంస్థలకు అప్పగించారని తెలిపారు. ప్రాజెక్టు ఇసుక పొరలపై నిర్మాణం చేపట్టారని తెలిపారు. 30 క్యూసెక్కుల నీరు నెలలు చేసే సామర్థ్యంతో అంచనా వేస్తే దానిని 50 లక్షల క్యూసెక్కుల నీరు నిలవశేష సామర్థ్యంతో నిర్మాణం చేపట్టారని అన్నారు. ఇంత కష్టతరమైన డ్యామ్ నిర్మాణాన్ని కి డబుల్ డయాఫ్రమ్ వాల్ నిర్మించాలి అని నిపుణుల కమిటీ సూచించినప్పటికీ ఖర్చు మిగిల్చుకోవడం కోసం ఒక్కటే డయాఫ్రమ్ వాల్ నిర్మించారని అది కాస్త ఇప్పుడు కొట్టుకుపోయిందని అన్నారు. ప్రాజెక్టు నిర్మించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోకపోతే, భవిష్యత్తులో పోలవరం నుంచి కాకినాడ వరకు ముంపుకు గురై 40 లక్షల మంది ప్రాణాలు గాలిలో దీపముల మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

**ముఖ్యమంత్రి మారిన వెంటనే నిర్మాణ సంస్థల మారేవి :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి మారిన వెంటనే పోలవరం ప్రాజెక్టు నిర్మాణ సంస్థలు మారేవని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో సీనయ్య కన్స్ట్రక్షన్ కంపెనీ నిర్మాణం చేపట్టిందని తెలిపారు. కిరణ్ కుమార్ రెడ్డి పాలనలో కృష్ణారెడ్డి కంపెనీ నిర్మాణ పనులు చేపట్టిందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ఎల్.అండ్ టి సంస్థ నిర్మాణం చేపట్టిందని, ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన అనంతరం నవయుగ నిర్మాణ సంస్థ పనులు చేపట్టినట్లు తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ కాపర్ డ్యాం నిర్మాణం, డయాఫ్రం వాల్ నిర్మాణం తదితర ప్రాజెక్టు ఎక్కువ శాతం నిర్మాణాలు చంద్రబాబు హయాంలోనే జరిగినవిని అన్నారు. పోలవరం నిర్మాణం లోపాలు ఎవరివి రాజశేఖర్ రెడ్డి వా ? కిరణ్ కుమార్ రెడ్డివా? చంద్ర బాబు నాయుడు లేదా జగన్ దా.? అని ప్రశ్నించారు. ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టు వైఫల్యానికి నిర్మాణ సంస్థలు బాధ్యత వహిస్తాయ? లేదా ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా? అని అన్నారు. కోట్లాది రూపాయల వ్యాయామంతో నిర్మిస్తున్న ప్రాజెక్ట్ పనులలో నిర్లక్ష్యం వహించిన ప్రభుత్వం నిర్మాణ సంస్థలు పై చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు అవకతవకలపై హైకోర్టులో కోర్ట్ లో పిల్ చేస్తానన్నారు. ముందుగా ప్రాజెక్టు వల్ల నిర్వాసితులైన వారికి ప్యాకేజీ ఇచ్చిన తరువాతే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని కోరారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో మన్యం వీరుడు అల్లూరి జయంతి వేడుకలు





**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** జిల్లా పోలీసు కార్యాలయం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం. డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ కార్యాలయంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురష్కరించుకొని గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ యస్. శ్రీధర్ ఐ.పీ.ఎస్. అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సదర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ " బ్రిటీష్ పాలకులు మన్యం నుండి సంపదను దోచుకునే క్రమంలో అక్కడ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న క్రమంలో బ్రిటీష్ పాలకుల అకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడిన విప్లవ యోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని గెరిల్లా యుద్ధతంత్రాన్ని ఉపయోగించి శత్రువుల ఆయుధగారాలే తమ ఆయుధాగా రాలుగా తలంచి బ్రిటీష్ పాలకులను గడగడలాడించారని, పోలీస్ స్టేషన్ల నుండి ఆయుధాలను తీసుకొని వెళ్ళేటప్పుడు భారతీయ పోలీస్ లకు ఇబ్బంది కలగకూడదు అనే ఉద్దేశ్యంతో ఆయుధాల రిజిస్టర్ లలో నమోదు చేసి, సంతకం చేసి ఆయుధాలను తీసుకు వెళ్లి బ్రిటీష్ పాలకులకు హెచ్చరికలు పంపిన పోరాటయోధుడు అల్లూరి సీతారామరాజు అని, ఆయన పోరాటాన్ని ఎదురించలేని బ్రిటిష్ ప్రభుత్వం మలబారు ప్రాంతం నుండి సైన్యాని రప్పించి ఆయనను మట్టు పెట్టారని, ఆయన విప్లవ యోధుడు అని, స్వాతంత్ర్య సమర యోధులు అని, అందుకే ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకొంటున్నాము అని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎస్. ఖాదర్ బాషా , ఎస్బి ఇన్స్పెక్టర్, డి . సి.అర్.బి ఇన్స్పెకర్, రిజర్వు ఇన్స్పెక్టర్ సిబ్బంది పాల్గొన్నారు.



## అమలాపురంలో విద్యాసంస్థల
# బంద్ విజయవంతం

**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** దేశవ్యాప్త విద్యాసంస్థల బందులో భాగంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో అమలాపురంలో ప్రభుత్వ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల విద్యార్థులు సంపూర్ణంగా బంధు లో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్ సాపే రమేష్ బహుజన స్టూడెంట్ నాయకులు పాలమూరు మోహన్ బాబు పాల్గొన్నారు.

## అమలాపురం మున్సిపాలిటీ 12,13, వార్డుల్లో
# మోడీ, చంద్రబాబు. పవన్. ఫోటోలు ఏర్పాటు



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మున్సిపాలిటీలో 12,13, వార్డు సచివాలయంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఫోటోలు పెట్టారు , ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా సుబ్బారావు, పంచాయతీ బోర్డు మెంబర్ అమలాపురం రూరల్ ప్రధాన కార్యదర్శి దేగల వెంకటరమణ టిడిపి నాయకులు వెలుగట్ల లక్ష్మణరావు జనసేన నాయకులు మహమ్మద్ మహబూబ్ షరీఫ్, మొహమ్మద్ బషీర్, మొహమ్మద్ షఫీ, షేక్ కరీముల్లా బాబా,శ్రీను, మున్వర్, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి
# మోహనరంగా జయంతి

## కాపునాడు ఆధ్వర్యంలో భారీ అన్నదానం



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** దివంగత వంగవీటి మోహనరంగా జయంతి సందర్భంగా రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి అన్న క్యాంటీన్ వద్ద కాపునాడు ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజమండ్రి పార్లమెంటు కాపునాడు అధ్యక్షుడు గుదే రఘు నరేష్, నగర అధ్యక్షుడు ముమ్మిడి వీరబాబు, కార్యవర్గ సభ్యులు నవంశెట్టి వీరబాబు, అక్కిరెడ్డి ప్రసాద్, గోపిశెట్టి విజయలక్ష్మి, సింహాద్రి నాగభూషణం, వురింకల సతీష్, దేవకివాడ చక్రపాణి, సిరికి త్రిమూర్తులు, ర్యాలీ రామ కృష్ణ, విన్న వాసు, అల్లాటి రాజు, మంచాల సునీల్, పిల్ల దుర్గా ప్రసాద్, వార్డు అధ్యక్షులు రొక్కం నాగ ప్రసాద్,గొర్రెల వేణు గోపాల్, లక్ష్మీనారాయణ,వివిడి ప్రసాద్,కొప్పాల అప్పారావు, శంఖం జగదీష్,తలారి శ్రీనివాస్, కొనటం నాగు, నాయకులు నాగిరెడ్డి సుబ్బారావు, బసవా రాఘవులు, దేశినీడి రాంబాబు, అడబాల రాజు,ఆసూరి సుధాకర్, మొండ్రెడ్డి ప్రసాద్, గుణం శ్యాంసుందర్, స్వామి, వై వి డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ కార్యాలయంలో అల్లూరి
# జయంతి వేడుకలు

### కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ఠ

### స్వాతంత్ర సమర యోధుడు శ్యామల వెంకట రామయ్యకు సన్మానం



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్ :** చింతూరు ఐటీడీఏ కార్యాలయంలో గురువారం అల్లూరి సీతారామరాజు 127వ జయంతి కార్యక్రమాన్ని ఐటీడీఏ పీవో కావూరి చైతన్య ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ఠ పాల్గొన్నారు.ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటాలు, స్వాతంత్ర గురించి వివరించడం జరిగింది అనంతరం అల్లూరి జయంతి సందర్భంగా స్వాతంత్ర సమర యోధుడు శ్యామల వేంకట రామయ్య ను సన్మానించడం జరిగింది.

# పెద్దాపురం మరిడమ్మతల్లి ఉత్సవం తెలుగింటి ఆషాఢ ఆచారం

(జాతర ఉత్సవాల సందర్భంగా విశ్వం వాయిస్ ప్రత్యేక కథనం)



కాకినాడ జిల్లా (పెద్దాపురం ):విశ్వం వాయిస్ న్యూస్

తెలుగు ప్రజలు ప్రపంచ వ్యాపితంగా మరిడమ్మ అమ్మవారి జాతరను ఆషాఢ మాసంలో స్మరించుకుంటారు. జేష్ఠ మాస అమావాస్య నుండి ఆషాడ మాసం అమావాస్య వరకూ 37 రోజులు కాకినాడ జిల్లా పెద్దాపురం మరిడమ్మ దర్శనానికి జనం పోటె త్తుత్తారు. ఆషాఢ మాసం.. మరిడమ్మ విశేషాలు గమనిస్తే.. కలియుగ కల్పతరువైన వర్షఋతువు ఆషాడం నుంచి మొదలవుతుం ది. సూర్యుడు మిథున రాశి నుంచి కర్కాటక రాశికి ప్రవేశంతో ఉత్త రాయణ పుణ్యకాలం పూర్తయ్యి దక్షిణాయనం మొదలవుతుంది. దక్షి ణాయనం పితృదేవతల సంస్మరణలకు అమో ఘకాలం. దాన జప పారాయణ సముద్ర నదీ స్నానాలకు ముక్తిదాయ కం. చెప్పులు గొడుగు దానం చేయడం విశిష్ట ఫలితం. ఉగాది కాల మానంగా నాలుగవ నెలలో పౌర్ణమినాడు చంద్రుడు ఉత్తరాషాఢ లేదా పూర్వాషాఢ నక్షత్రాలతో వున్న నెలను ఆషాడ మాసం అంటారు. శూన్య మాసంగా పిలుస్తారు. ఈ ఏడాది ఆషాడ మాసం జూలై 6 న ప్రారంభమై.. ఆగష్టు 4 న ముగుస్తుంది. ఈ నెలలోనే త్రిమూర్తి స్వరూపుడైన గురువుని ఆరాధించే పర్వదినం గురుపూర్ణిమగా వ్యాస పూర్ణిమగా మహాభాగవ తాన్ని రచించిన వేద వ్యాసుడు జన్మించిన రోజును నిర్వహిస్తారు . ఆషాడ శుద్ద విదియ రోజున పూరీ జగన్నా దుడు బలభద్ర సుభద్ర రథయాత్ర జరుగు తుంది. ఆషాడ సప్తమిని భానుసప్తమి గా ఉత్తరం నుంచి దక్షిణ దిశకు పయనిస్తున్న సూర్యుడు మూడు నెలలు తర్వాత మధ్యకు చేరి పగలు రాత్రి నిమిషం ఘడియ విఘడియల తేడా లేకుండా సరిసమానం గా ఉంటాయని.. ఆషాఢ శుద్ధ ఏకాదశి తిధిన విష్ణువు పాల కడలిపై యోగ నిద్రలోకి వెళ్ళే సందర్భాన్ని తొలి ఏకాదశిగా పరిగణిస్తా రని ఈ నెల్లోని ఏకాదశిని తొలి ఏకాదశి గా శయన ఏకాదశి గా చాతుర్మాస వ్రత దీక్ష చేపడతారు. గ్రామ దేవతలకు నీరాజన ఉత్సవాలు జరుపు తారు. ఆషాడ మాసం అనారోగ్య మాసం కూడా.. విపరీతమైన ఈదురుగాలులతో పాటు వర్షాలు పడే నెల.. దీంతో కాలువ లలోను నదులలోను ప్రవహించే నీరు పరి శుభ్రంగా ఉండదు. చెరువుల లోనికి వచ్చి చేరిన నీరు అపరి శుభ్రంగా ఉంటుంది. వ్యాధుల బారిన పడతారు. ఈ నెలలో కొత్తగా పెళ్లి అయిన జంట అత్తగారి ఇంట్లో అడుగు పెట్టకూడదనే సంప్రదాయం వుంటుం ది. ఆషాడ మాసంలోని కొత్తనీరు త్రాగటం వల్ల రోగాలు వచ్చే సమయ మని తినే ఆహారం విషయంలో నియమా లు పాటిస్తారు.. 17వ శతాబ్దంలో మారెమ్మగా కలరా మసూచికా బారినుండి కాపాడిన అమ్మగా చింతపల్లి వారి ఆడపడుచుగా వెలిసిన చరిత్రతో కాలగతిలో మరిడమ్మగా ప్రసిద్ధి చెందిన మరిడమ్మ తల్లి ప్రసిద్ధి చెందిన గ్రామ దేవత. 1952 నుండి దేవాదాయ శాఖ పర్యవేక్షణలో వున్న ప్రముఖఆలయం. పెద్దాపురం మానోజి చెరువుకి అతి సమీపంలో అమ్మవారు వెలిసిన చరిత్ర ప్రసిద్ధి. మరిడమ్మ తల్లి కొలువై వున్న ప్రాంతం అంతా చిట్టడివిగా వున్న అప్పటి పూర్వ రోజుల్లో ఆనాటి పశువుల కాపరులకు 16 ఏళ్ల అమ్మాయి కనిపించి చింతపల్లి ఆడపడుచు ఇక్కడ వుందని మావాళ్ళకి చెప్పండని ఆ యువతి చెప్పిన మరుక్షణం ఆ మాటలు ఆలకించిన వారికి కనిపించక పోవడం.. చింతపల్లి కుటుంబానికి అంతకు మునుపే మరిడమ్మ అమ్మవారు మానోజీ చెరువు సమీపంలో ఆలయం నిర్మించవలసినదిగా కోరుతున్నట్లు మనోజ్ఞాన సంకల్పంగా వారికి ఆశావహం కావటం.. మానోజి చెరువు చుట్టు పక్కల ప్రాంతాలు వెతకగా లభ్యమైన పసుపు కర్ర రాతిప్రతిమ లభ్యం కాగా వాటిని యధా స్థానంలో అక్కడనే వుంచి తాటాకు పందిరి లో గద్దెను ప్రతిష్ఠించి ఆరాధించటం జరిగింది. ఆనాటినుండి ఆ గ్రామం లో ప్రతిగడప శోభాయమానంగా వైభవం కావడంతో అదేరీతిగా పూర్వీకులనుండి ప్రతీసంవత్సరం జేష్ఠమాస అమావాస్యనుండి ఆషాడమాసం లోని అమావాస్య వరకూ 37 రోజుల జాతర సంస్కృతి నిర్వాహణ ఏర్పడింది. దశ దిశలా వ్యాపించిన శుభ సందేశంతో శ్రీమరిడమ్మదర్శనా నికి విశేషంగా భక్తులు ప్రతి ఏటా వస్తుంటారు. అమావాస్యకు పక్షంరోజులు ముందుఉయ్యాల తాడి వేయడం ఇక్కడి ప్రాచీన సంప్రదాయం. జాతర ముగిసే వరకూ అమ్మ వారితో ఆమె ఆడపడు చులు ఉయ్యాల తాడి వద్దనుండి భక్తుల ఆలనాపాలన చూస్తారని ప్రగాఢ నమ్మిక. ఉయ్యాలతాడిని అక్కడిరైతుల పొలాల గట్లమీద ఎంపిక చేసి సమర్పి స్తారు. ఉయ్యాల తాడిని భుజాల మీద మోస్తూ ఊరేగింపుగా డప్పులుగరగల తో ఆడపడుచులు తాడిలకు స్నానం చేయించి పసుపు కుంకుమరాసి పాతపెద్దాపురం కోటముందు నుండిగుడివద్దకు సాగనంపుతారు. మొట్టమొదటి జాతర పాత పెద్దాపురంకోట ముందు గ్రామస్థులు నిర్వహిస్తారు. గత ఏడాది కాకినాడ భోగి గణపతి పీఠం నుండి చేపట్టిన తిరుమల తిరుపతి పాదయాత్రలో కాలినడకన పెద్దాపురం మరిడమ్మ వారిని వెళ్ళేటప్పుడు వచ్చేటప్పుడు దర్శించి నిద్రచేసిన మహద్భాగ్యం కలిగింది. మరిడమ్మ తల్లి దయ వుంటే శ్రీకర శు భకర జయకర మంగళకర ఆశీస్సులతో అన్నీ వున్నట్టేనని.. భావిస్తూ ఆడపడుచులతో ఇంటింటా మరిడమ్మ దర్శనాన్ని ఆషాఢ సంప్రదాయంగా ఆచరిస్తారు. శుభం భూయాత్

## గంగిశెట్టికి రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో ఘన సత్కారం

### ఘనంగా వంగవీటి 77వ జయంతి వేడుకలు



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** బెజవాడ ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా 77వ జయంతి వేడుకలు రాజానగరం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. గురువారం వంగవీటి జయంతి సందర్భంగా కోరుకొండ, రాజానగరం, సీతానగరం మండలాలలో రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. రాజానగరం మండలం పాలచర్ల గ్రామంలో రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడుతూ రంగా ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలన్నారు. అనంతరం పాలచర్ల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంగిశెట్టి చంటిబాబుకి ఇటీవల తెలుగుదేశం పార్టీ “రాష్ట్ర కార్యదర్శి” పదవి వరించడంతో గ్రామస్తులు, రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి సాల్వతో ఘనంగా సత్కరించి పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేశారు. గంగిశెట్టి భవి ష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాం క్షించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గంగిశెట్టి రాజేంద్ర, సూరపురెడ్డి రాజారావు, పిల్లా సత్తిబాబు, రేలంగి రామకృష్ణ, దాసరి శ్రీనివాస్, ఎలుగుబంటి రాంబాబు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి 77వ జయంతి వేడుకలు



**కాకినాడసిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :**
దివంగత కాపు ఉద్యమ నేత వంగవీటి మోహన రంగారావు 77వ జయంతి వేడుకలను కాకినాడలో ఘనంగా నిర్వహించారు. గురువారం కాకినాడ శారదాంబ గుడి పక్కన ఉన్న దివంగత రంగా విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ కార్య క్రమానికి హాజరైన కాకినాడ సిటీ, రూరల్ ఎమ్మెల్యేలు వన మాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), పంతం వెంకటేశ్వ రరావు (నానాజీ)లు హాజరయ్యారు. రంగా నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి వారు మాట్లాడుతూ నాడు వంగవీటి రంగా పేద ప్రజలకు అండగా నిలిచారని చెప్పారు. ఆయన నిరంతరం ప్రజలకు ఏదో చేయాలనే తపనతో ఉండేవారన్నారు. ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కొండబాబు, నానాజీలు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో కాపు జేఏసీ రాష్ట్ర నాయకుడు వాసిరెడ్డి ఏసుదాసు, టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నాయకులు సంగిశెట్టి అశోక్, ఇమ్మిడిశెట్టి వెంకటరమణ, జగన్, పసుపులేటి వెంకటేశ్వరరావు, దుగ్గన బాబ్జి, సత్తిబాబు, శ్రీను, బాబి, మాస్టారు, జొన్నాడ వెంకటరమణ, రామదేవు సీతయ్య దొర, బున్నీ, శేషు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు 127వ జయంతి నివాళులు



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :**
ధవలేశ్వరం గ్రామంలో స్థానిక మసీద్ సెంటర్ వద్ద అల్లూరి సీతారామరాజు విగ్రహానికి మాజీ ఉప సర్పంచ్ మెండసత్తులు ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు అభిమానులు స్థానిక నాయకులు సాధనాల శివ, వేగిశెట్టి కోదండ రామారావు, శ్రీరంగం బాలరాజు, మేండ రాజేష్,ముత్యాల పోసి కుమార్, ముద్దాల అను, పందెల్ల భాను, అడపా హరీష్, ఒంటెద్దు స్వామి, దూది సాయి,నారపు రెడ్డి మురళి,సత్యం వెంకటరమణ,జంగాల వీధి ఫ్రెండ్ సర్కిల్ నాళ్ల రమేష్, స్థానిక నాయకులు పాల్గొని ఘనంగా అల్లూరి జయంతి కార్యక్రమాలు నిర్వహించారు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

**ఎన్ టి ఏ ఏజెన్సీని రద్దు చెయ్యాలి.. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజినామా చెయ్యాలి**

**పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలి.. ప్రభుత్వ పాఠశాలలు మూసివేతను ఆపాలి**





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** నీట్– నెట్ ప్రవేశ పరీక్షలో నష్టపోయిన విద్యార్థులను ప్రభుత్వ%శీ% ఆదుకోవాలి. అని పీడీఎస్‌యూ, స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా డిమాండ్ చేసారు. ఐక్య విద్యార్థి సంఘాల ఆల్ ఇండియా బంద్ విజయవంతం అయ్యింది. స్థానిక కోటిపల్లి బస్టాండ్ బాలికల ఉన్నత పాఠశాల వద్ద ప్రదర్శన చేసారు. అనంతరం పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ కిరణ్‌కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.రాజా ,ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తారకేశ్, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ నీట్ పరీక్ష ఫలితాలు నోటిఫికేషన్ నియమ నిబంధనల ప్రకారం జూన్ నెల 14న విడుదల కావాల్సి ఉండగా పరీక్షల నిర్వహణలో లోపాలు బయటకు రాకుండా ఎన్నికల ఫలితాలు విడుదలైన రోజు జూన్ నెల 4వ తేదీన విడుదల చేయడం అనేక అను మానాలకు దారితీస్తున్నాయని తెలిపాడు. పరీక్షలో విద్యార్థులకు చిత్ర విచిత్రమైన మార్కులు వచ్చాయని కొంత మంది విద్యా ర్థులకు 718, 719 మార్కులు ఎలా వచ్చాయని ఎన్టిటిఏ ఏజెన్సీని ప్రశ్నించారు. యూజీసీ మాత్రం గ్రేస్ మార్కులు కలిపామని చేతులు దులిపెసుకునే ప్రయత్నం వేస్తూ దాటివేసే ధోరణిలో ఉందన్నారు. అలాగే గ్రేస్ మార్కులు కలపాలని నీట్ యూజ్ నియమ నిబంధనలలో లేకున్నా ఎలా కలిపారని ప్రశ్నించారు. ఇప్పటికి విడుదలైన 1 పరీక్ష ఫలితాలలో ఒకే పరీక్ష కేంద్రంలో వరుసగా ఉన్న విద్యార్థలకు ఒకే విధంగా మార్కులు రావడం ప్రవేశ పరీక్ష లోపాలను ఎత్తి చూపుతుం దన్నదని తెలిపారు పేపర్ లికేజీ అయిందని వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వం. ఎన్డీఏ విచారణ చేపట్టకుండా విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకునే విద్యార్థులకు అన్యాయం జరుగుతున్నరని వారు వాపోయారు. అలాగే నీ ప్రవేశ పరీక్షను కేవలం హిందీ,ఇంగ్లీష్ లో నిర్వహించడం వలన దక్షణాది రాష్ట్రాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వక్షం చేశారు. నీట్ యూజీ పరీక్షను స్థానిక బాషలలో కూడా నిర్వహించి దక్షణాన్ని రాష్ట్రాల ప్రజలకు న్యాయం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

అవినీతి, అక్రమాలకు తావు లేకుండా నీట్ యూజ్ ప్రవేశ పరీక్షను నిర్వహించాలని, ఆక్రమాలపై వస్తున్న ఆరోపణలను పరిగణలోకి విచారణ జరిపించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కేంద్రీకత విద్యా వ్యవస్థను రద్దు వ్యవస్థను రద్దు చేయాలని రాష్ట్ర హక్కులను హరించవద్దని హెచ్చరించారు. ఇప్పటికైనా నీట్ పరీక్షలు లీకేజ్ పై దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా తక్షణమే స్పందించి నీట్ మీధ తమ వ్యఖరి స్పష్టం చేయాలన్నారు. ప్రభుత్వం దోషులను కఠినంగా శిక్షించకుంటే, ఆందోళన కార్యక్రమం కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమం లో పిడిఎస్ యు భాను ప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు, మణికంఠ, ఎస్ఎఫ్ఐ నాయకులు భాస్కర్, జ్యోతిర్మయి, సురేష్, కనక, నాగచైతన్య, లహరి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు భరత్, సంజయ్, శివాజీ, రోహిత నాయకులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షను రద్దు చేయాలని దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతం


**ఎన్ టి ఏ సంస్థను రద్దు చేయాలి**

**నీట్ పరీక్షను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పోరాటం చేయాలి**

**ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా కాకినాడలో బంద్ విజయవంతం**




**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :**నీట్ పరీక్షను రద్దు చేయాలని ఈరోజు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ కాకినాడలో లో విజయవంతం అవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కార్యదర్శి ఎం. గంగా సూరిబాబు,ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై. బాబి విద్యార్థి జేఏసీ నాయకులు బుల్లి రాజు, పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు సిద్దు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నీట్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలలో ఒక్కొక్క విద్యార్థి నుండి 30 లక్షల రూపాయలు వసూలు చేసి పేపర్ లీకేజ్ చేశామని బహిరంగంగా చెప్తా ఉన్న కేంద్ర ప్రభుత్వం వారిపైన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా చేస్తున్నారు. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలు నీట్ పరీక్షను రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మాణ ప్రవేశపెట్టారు. కానీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీట్ పరీక్ష పైన ఏమాత్రం కూడా మాట్లాడడం లేదు తక్షణమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నీట్ పరీక్ష రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం పైన పోరాటం చేయాలని తెలిపారు. నీట్ పరీక్షను నిర్వహించిన ఎన్ టి ఏ సంస్థను తక్షణమే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన్ రాజీనామా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే చనిపోయిన విద్యార్థి కుటుంబాలను కోటి రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని దేశవ్యాప్తంగా కూడా ప్రైవేట్ విద్యాసంస్థలు కార్పొరేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా ఫీజులు పెంచి డబ్బులు దోచుకుంటున్నారని వెంటనే వాళ్లపై చర్యలు తీసుకోవాలని వైద్య విద్యతో వ్యాపారం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకొని పేద మధ్య బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేటువంటి పద్ధతులలో పేపర్ లీకేజీలు చేస్తున్న ఆ పరీక్షను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. తక్షణమే నీట్ పరీక్షను రద్దు చేస్తూ నీట్ పరీక్ష నిర్వహించిన ఎన్టిఏ సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు ఎస్ ఎఫ్ ఐ కాకినాడ నగర, రూరల్ అధ్యక్ష, కార్యదర్శి లు రాజేష్, వాసుదేవ్,సాయిత్,ఏఐవైఎఫ్ నాయకులు పొన్నాడ దుర్గాప్రసాద్ ఎం వీరబాబు ఎస్ ఎఫ్ ఐ నాయకులు జైరామ్, అభిషేక్, రోహిత్, విశాల్,ఆదర్శ్, అభిషేక్,లావణ్య,అనుశ్రీ,వర్ణిక,హేమ,సిందు, అమృత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీతారామరాజు ధైర్య సాహసాలు నేటి యువతకు ఆదర్శం

**జిల్లా కలెక్టర్ షాన్ మోహన్**

**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :**
స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు చూపిన ధైర్య సాహసాలు వెలకట్టలేనివి, ఆయన అందించిన స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం నిలుస్తుందుందని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ పేర్కొన్నారు. గురువారం అల్లూరి సీతారామరాజు 127వ జయంతోత్సవం సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమం, సీతారామరాజు స్మారక కళా వేదిక ఆధ్వర్యంలో కాకినాడ నాగమల్లితోట జంక్షన్ వద్ద గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కాకినాడ కమిషనర్ జె.వెంకటరావు ఇతర జిల్లా అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ గిరిజన ప్రాంత ప్రజలలో స్వాతంత్ర కాంక్షను రగిలించడంలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు ప్రముఖ పాత్ర పోషించారన్నారు. భారతదేశంలో బ్రిటీష్ వారు చేస్తున్న దోపిడిపై గిరిజన ప్రజలకు చైతన్యం కలిగిచడంలో విశేష కృషి చేసిన సమరయోధుడు అల్లూరి సీతారామరాజు అని కొని యాడారు. గిరిజన ప్రజలు మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరు ఆయన ధైర్య సాహసాలను, సేవలను గుర్తుపెట్టుకుని అందరిలో ఆయన స్ఫూర్తిని నింపేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ కోరారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జేడీ డీవీ రమణమూర్తి, డీటీడబ్ల్యూవో ఎం.విజయశాంతి, పశు సంవర్ధక శాఖ జేడీ ఎస్ సూర్యప్రకాశరావు, బీసీ సంక్షేమ అధికారి ఎం.లల్లి, సెట్రాజ్ సీఈవో ఎవీఎస్ఎన్.మూర్తి, అల్లూరి సీతారామరాజు స్మారక కళా వేదిక ప్రతినిధులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలసిన జిల్లా ఎస్పీ



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :**
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా నూతనంగా నియమితులైన కలెక్టర్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పి డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన రావిరాల మహేష్ కుమార్ ఐ.ఎ.ఎస్., ని జిల్లా ఎస్పి ఎస్. శ్రీధర్ ఐ.పి.ఎస్., మరియు జిల్లా అదనపు ఎస్పి ఎస్. ఖాదర్ బాషా కలెక్టరేట్ వద్ద మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలియజేసినారు.

సినీ వాయిస్ CINEMA

## టాలీవుడ్‌లో రష్యా భామ!



టాలీవుడ్‌లో విదేశీ భామలు నటించడం అన్నది చాలా రేర్. రాజమౌళి, సింగీతం శ్రీనివాసరావు లాంటి స్టార్ డైరెక్టర్లు విదేశీ నటుల్ని తీసుకొచ్చి సామసాలు చేయాలి తప్ప! మిగతా వారెవ్వరూ వాళ్ల జోలికి వెళ్లరు. ఆర్ఆర్ఆర్ చిత్రంలో బ్రిటన్ బ్యూటీ ఒలివియో మోరీస్, అలీసన్ డూడ్డి లాంటి వారిని తన కథలో పాత్రలకు అవసరం మేర జక్కన్న తీసుకొచ్చారు. అంతకు ముందు సింగీతం వెల్కమ్ ఒబామా సినిమా లో చైల్డ్ ఆర్టిస్ట్ పాత్ర కోసం రిచెల్ అనే ఓ బాలుడిని తీసుకొచ్చాడు. ఆ బాలుడి చుట్టూనే ఆ కథ ఉండటంతో తప్పలేదు. వీళ్లు గాకీ విదేశీ భామల కేటగిరికి సన్నిలియోన్ లాంటి వాళ్లు వస్తారు. ఇక బ్యాక్ గ్రౌండ్‌లో పనిచేసే విదేశీయులున్నా? వాళ్లంతా లెక్కలోకి రానివారే. వీళ్లందరికంటే ముందు తీన్మార్ సినిమాలో రష్యాకి చెందిన అన్నాలెజ్నీవా కూడా నటించారు. అందులో ఆమె పవన్ కళ్యాణ్‌కి జోడీగా ఓ పాత్ర చేసారు. ప్రస్తుతం ఆమె పవన్ కళ్యాణ్ భార్య అన్న సంగతి తెలిసిందే. తాజాగా అదే రష్యా నుంచి మరో భామ టాలీవుడ్‌కి దిగుమతి అయింది. లియుబా పామ్ అనే అమ్మడు ఎంట్రీ ఇచ్చింది. నిన్ను వదలను అనే హారర్ సినిమాలో నటిస్తుంది. షిరాజ్ మోహదీ దర్శకత్వంలో అశోక్ కుల్లర్ నిర్మిస్తోన్న చిత్రమిది. ఇందులో లియూబా ఓ కీలక పాత్ర పోషిస్తుంది. ఆమె రష్యాలోనటే కాదు. సింగర్ గా, నిర్మాతగా రాణిస్తుంది. వెబ్ సిరీస్ లకు రైటర్ గానూ ఈ అమ్మడు పనిచేసింది. మొత్తానికి టాలీవుడ్ క్రేజ్ రష్యా బ్యూటీలకు బాగానే ఎక్కేసిందని తెలుస్తుంది. అన్నాలెజ్నీవా తర్వాత టాలీవుడ్ లో లియూబా కూడా బాగా ఫేమస్ అవ్వాలని నెటి జనులు కోరుకుంటున్నారు. టాలీవుడ్ లో రైటర్లకు మంచి డిమాండ్ ఉంది.

## అందాల రకుల్ కవ్వింపులు



కేరింత సినిమాతో టాలీవుడ్ లో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్ తెలుగు లో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ సినిమాతో మొదటి విజయాన్ని సొంతం చేసుకుని తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ గా నిలిచిన విషయం తెల్సిందే. హీరోయిన్ గా ఒకానొక సమయంలో చేతిలో అర డజను సినిమాలు చేస్తూ వచ్చింది. హీరోయిన్ గా టాలీవుడ్ లోనే కాకుండా బాలీవుడ్ మరియు కోలీవుడ్ లో కూడా బిజీ బిజీగా సినిమాలు చేసిన ఈ అమ్మడికి ఈ మధ్య కాలంలో ఆశించిన స్థాయిలో ఆఫర్లు దక్కడం లేదు. అయినా కూడా సోషల్ మీడియాలో వరుసగా ఫోటో షూట్స్ తో వైరల్ అవుతూనే ఉంది. తాజాగా రెడ్ డ్రెస్ లో కవ్వించే చూపులతో భలే ఉందే అంటూ నెటిజన్స్ ని కవ్వించింది. అందాల రకుల్ కవ్వింపుల ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం. అయినా కూడా ఈ అమ్మడికి దక్కాల్సిన ఆఫర్లు దక్కడం లేదు. ఈ స్థాయి అందాల ఆరబోత చేసినా కూడా హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ కు ఆఫర్లు దక్కడం లేదు అనేది కొందరి అభిప్రాయం. రకుల్ ప్రీత్ సింగ్ తాజా ఫోటో షూట్ తో కవ్విస్తున్న తీరుకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఇదే స్థాయిలో అందాల ఆరబోత చేస్తే ముందు ముందు హీరోయిన్ గా మరిన్ని సినిమాల్లో నటించే అవకాశాలు ఉన్నాయి. కమల్ హాసన్ హీరోగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన ఇండియన్ 2 లో రకుల్ ప్రీత్ సింగ్ కీలక పాత్రలో కనిపించబోతుంది. ఇండియన్ 2 తర్వాత ఈమె మళ్లీ బిజీ అయ్యేనా చూడాలి.

## ఇదంతా మీ వల్లే.. ఊర్వశి ఎమోషనల్ !




బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా గురించి సోషల్ మీడియా ఉపయోగించే వారికి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎప్పుడు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ భామ 2024లో ఇన్‌స్టాగ్రామ్‌లో అత్యధిక ఫాలోవర్లు కలిగిన టాప్ 10 భారతీయులలో ఒకరుగా గుర్తింపు తెచ్చుకుంది. ఈమెకు ఇన్‌స్టాగ్రామ్ లో సుమారు 72.9 మిలియన్ల మంది ఫాలోవర్స్ ఉన్నారు. భారతదేశంలోనే అత్యధికంగా అభిమానులు ఫాలో అవుతున్న నటీమణులలో ఒకరుగా గుర్తింపు తెచ్చుకోవడం తో పాటు ఈ ఘనత సాధించిన అతి తక్కువ వైశం వ్యక్తిగా కూడా ఊర్వశి రౌతేలా ఇప్పుడు బాగా పాపులర్ అయ్యారు. ఊర్వశి రౌతేలా ఫార్చ్ టాప్ 10 లిస్టులో ఎంట్రీ ఇవ్వడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. 2013లో సినీ ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టిన ఈ బ్యూటీ నెట్వర్క్ ఇప్పుడు 770 కోట్లు అని అంచనా. అయితే ఇది ఆమెకు వారసత్వంగా వచ్చిన ఆస్తి కాదు.. ఇందులోని ప్రతి రూపాయి ఆమె ఎంతో కష్టపడి సంపాదించింది. ఒకరకంగా చెప్పాలి అంటే కింగ్ కోహ్లీ, మన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కంటే కూడా ఈమెకే ఇన్‌స్టాగ్రామ్ లో ఫాలోయింగ్ ఎక్కువ. ఇదంతా ఆమె తన పట్టుదలతో, ఎంతో క్రమశిక్షణతో సాధించిన విజయం. గతంలో ఒకసారి ద యంగెస్ట్ ఇండియన్ అచీవర్ రికార్డ్ ఫోర్బ్స్ టాప్ 10 లిస్టులో ఈమె పేరు నమోదయింది. సంవత్సరాలు గడిచే కొద్దీ ఈ రికార్డులు పెరుగుతున్నాయి తప్ప తగ్గే సూచనలు కనిపించడం లేదు. గత కొద్ది సంవత్సరాలుగా భారత దేశంలోనే కాకుండా ఇంటర్నేషనల్ ప్లాట్ఫామ్స్ లో కూడా ఊర్వశి రౌతేలా బాగా పాపులర్ అయింది. (ఇది నేను ఎంతో కష్టపడి సొంతంగా సంపాదించుకున్నటువంటి అభిమానం. మీ అందరి సహాయం వల్లే నాకు ఇంత సక్సెస్ అందుతోంది. ఈరోజు మీ అందరి సహకారంతోటే నేను ఈ అరుదైన గుర్తింపు తెచ్చుకోగలిగాను" అని ఊర్వశి రౌతేలా తను ఆనందాన్ని వ్యక్తీకరించారు. అంతేకాదు తనని ఎంతగానో అభిమానించి ఆదరించే అభిమానులు ఎప్పుడూ తన పట్ల గర్వంగా ఉండేలా ప్రవర్తిస్తానని ఈ నేపథ్యంలో ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం ఆమె గ్లోబల్ ఇండియన్ సూపర్ స్టార్ ఊర్వశి రౌతేలా, జెస్సీ గిల్ చిత్రాలతో చాలా బిజీగా ఉన్నారు. ఇవి కాక అక్షయ్ కుమార్ నటిస్తున్న వెల్కమ్ 3, నందమూరి బాలకృష్ణ 109 లాంటి పెద్ద ప్రాజెక్ట్స్ లోకూడా ఆమె నటిస్తున్నారు.

క్రీడా వాయిస్


## ఆర్మీ ట్రైనింగ్ ఫెయిల్

### పాత పరుపులపై ప్రాక్టీస్.. పాక్ క్రికెటర్ల తిప్పలు



అస్తవ్యస్త దేశవాళీ వ్యవస్థ.. సెలక్షన్ లో రాజకీయ ప్రమేయం.. ఇష్టారీతిన క్రికెటర్ల వ్యవహారం.. ఇదంతా పాకిస్థాన్ క్రికెట్ లో ఎప్పటినుంచో ఉన్న తీరు.. అద్భుతమైన ప్రతిభ ఉన్నప్పటికీ ఆ జట్టు దానికి తగిన ఫలితాలు సాధించలేక పోతోంది. మరీ ముఖ్యంగా ఇటీవల పాక్ జట్టు ప్రమాణాలు బాగా పడిపోయాయి. వన్డే ప్రపంచ కప్ లో అఫ్ఘానిస్థాన్ చేతిలోనూ ఓడింది. కనీసం సెమీఫైనల్ కు కూడా చేరలేదు. తాజా టి20 ప్రపంచ కప్ లో అయితే పసికూన అమెరికా చేతిలో పరాభవం పాలైంది. దీంతోనే పాక్ జట్టు స్వదేశంలో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం అయ్యాయి. క్రికెటర్లు ముందుగా పాక్ కు వెళ్లకుండా ఇంగ్లండ్ లో గడిపారు. కాగా, టి20 ప్రపంచ కప్ కోసం పాక్ ఆటగాళ్లకు ఆర్మీ తరహా ట్రైనింగ్ ఇచ్చారు. కొండలు ఎక్కడం (ట్రెక్కింగ్), అడవులు, నదుల్లో నడుస్తూ సాధన చేశారు. ఇదేమీ ఫలితం ఇవ్వలేదని ప్రపంచ కప్ ను చూస్తే తెలిసింది. యూఎస్ఏ, భారత్ చేతిలో ఓటమితో బాగా ట్రోలింగ్ జరిగింది. దీనికోసమేనా ఆర్మీ ట్రైనింగ్? అంటూ వెటకారమాడారు. అయితే, మొన్నటి పరాజయం నుంచి బయటపడ్డ ఆ దేశ క్రికెటర్లు లాహోర్ లోని గడాఫీ స్టేడియంలో మళ్లీ సాధన మొదలుపెట్టారు. పాకిస్థాన్ క్రికెటర్లు అంటే ఫీల్డింగ్ లో బాగా పూర్ అనే పేరుంది. క్యాచ్ లను నేలపాలు చేస్తుంటారని.. మ్యాచ్ లను జారవిడుస్తుంటారని చెబుతుంటారు. బహుశా దీనిని నివారించేందుకేనేమో.. కొత్త తరహా ప్రాక్టీస్ చేస్తున్నారు. ఇది సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వారు క్యాచ్ లు ప్రాక్టీస్ చేస్తున్న వీడియోలను చూస్తే.. పాత పరుపులను గ్రౌండ్ లో పరిచినట్లు తెలుస్తోంది. ఓపెనర్ ఇమామ్ ఉల్ హక్ ఆ పరుపుల మీద డైవ్ చేస్తూ క్యాచ్ అందుకుంటున్నాడు. అయితే, ఇది కూడా వ్యంగ్యం విమర్శలకు దారితీస్తోంది. 'బంతి ఎప్పుడైనా సరే.. ఇద్దరు ఫీల్డర్లకు దగ్గరగా వెళ్తేనే మా వాళ్లు అందుకోవడానికి ఇలా ప్రయత్నిస్తారు"“పీసీబీ..? ఇదే నిర్ణయం.. ఆటగాళ్లు మరింత చులకన అవుతారు. ప్రపంచ కప్ ముందు కూడా ఇలాంటి చర్యలతో విమర్శలు ఎదుర్కొన్నారు. అయినా మార్పు రాలేదు"“ఇదో జోక్.. ప్రపంచంలో క్రికెట్ ధనిక క్రీడ. పాకిస్థాన్ లాంటి జట్టు ఆటగాళ్లు ప్రొఫెషనల్స్. ఇలా పాత బెడ్‌లపై ప్రాక్టీస్ ఏంటి? తరువాత మ్యాచ్ లకు మైదానమంతా వీటితోనే నింపేస్తారేమో"“దీనికంటే మైదానంలోని గడ్డి మీద డైవ్ బెటర్. లేదంటే క్రికెట్ లో మళ్లీ సక్సెస్ కావడం కష్టమే"అంటూ నెటిజన్లు ఆటాడుకుంటున్నారు.

## 16 గంటల ప్రయాణంలో భారత క్రికెటర్లు



17 ఏళ్ల అనంతరం టి20 ప్రపంచ కప్ గెలిచిన ఆనందం.. 13 ఏళ్ల తర్వాత వరల్డ్ చాంపియన్ గా నిలిచిన సంబరం.. 11 ఏళ్ల అనంతరం కప్ కొట్టిన ఉత్సాహం.. ఏదైతేనేం.. టీమిండియా ఆటగాళ్ల సంబరాలు మామూలుగా లేవు. విజేతలుగా నిలిచి మూడు, నాలుగు రోజులైనా వారి కళ్లలో అదే ఆనందం.. ప్రపంచ కప్ తో బుధవారం బ్రిడ్జిటౌన్ నుంచి బయల్దేరిన భారత ఆటగాళ్లు గురువారం తెల్లవారుజామున ఢిల్లీలో కాలిడింది. దీంతోపాటే ఈ ఉదయం ప్రధాని మోదీని కలిసింది. కాగా, దీనికిముందు విమానంలో భారత హంగామాను బీసీసీఐ ట్వీట్ చేసింది. పాక్ క్రికెటర్ల తిప్పలు కప్పుకో సీటు..? బార్బడోస్ లో తుఫాను కారణంగా భారత జట్టు అక్కడే ఆగిపోయింది. దీంతో బీసీసీఐ మన క్రికెటర్ల కోసం ప్రత్యేక విమానాన్ని పంపింది. ఆ విమానంలో ప్రపంచ కప్ కోసం ప్రత్యేక సీటు కేటాయించారా? అన్నట్లు కప్ ను అందులో ఉంచారు. ఇక ఒక్కో క్రికెటర్ ప్రపంచ కప్ ను పట్టుకుని ఒక్కో విధంగా పోజులిచ్చారు. హైదరాబాదీ పేసర్ మొహమ్మద్ సిరాజ్ అయితే.. నీ కోసమే కదా ఎన్నాళ్లుగానో ఎదురుచూసింది అని ప్రపంచ కప్ ను రెండు చేతులతో గట్టిగా పట్టుకుని భావోద్వేగంగా మాట్లాడాడు. కోహ్లి కోహినూర్ వజ్రంలా అపురూపంగా స్టార్ బ్యాటర్, ప్రపంచ కప్ ఫైనల్లో అద్భుత ఇన్నింగ్స్ తో కప్ గెలిచేందుకు కారణమైన విరాట్ కోహ్లి అయితే.. ప్రపంచ కప్ ను ఓ కోహినూర్ వజ్రంలా అపురూపంగా చూశాడు. కెప్టెన్ రోహిత్ శర్మ తనదైన శైలిలో నాలుకను బయటపెట్టి.. వెనుక సూర్యకుమార్ పట్టుకోగా.. కప్ ను విమానం సీటుపై పెట్టి చూశారా? సాధించాం.. అన్నట్లుగా పోజులిచ్చాడు. వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్.. ప్రపంచ కప్ ను పైకెగరేసి.. బంతిని క్యాచ్ చేసినట్లు క్యాచ్ చేశాడు. యువ పేసర్ అర్షదీప్ కప్ తో సెల్ఫీ దిగాడు. మ్యాన్ ఆఫ్ ద టోర్నీగా నిలిచిన పేసర్ బుమ్రా అయితే.. తన కుమారుడికి కప్ ను చూపుతూ ఏదో చెప్పాడు. స్పిన్ ఆల్ రౌండర్ అక్షర్ పటేల్.. “ఇదిగో ప్రపంచ కప్ మా దగ్గరే ఉందు" అన్నట్లుగా సైగలు చేశాడు.

## 2025 ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ విడుదల



వచ్చే ఏడాది (2025)లో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఎనిమిది దేశాలు పాల్గొనే ఈ మెగా టోర్నీ కోసం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఏర్పాట్లు మొదలుపెట్టింది. ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు మొత్తం 15 మ్యాచ్‌లు నిర్వహించాలనుకుంటోంది. ఈ మేరకు డ్రాఫ్ట్ షెడ్యూల్‌ని పీసీబీ.. ఐసీసీకి అందజేసింది. దీని ప్రకారం చిరకాల ప్రత్యర్థులైన భారత్-పాక్ మ్యాచ్ మార్చి 1న లాహోర్‌లో జరగనుంది. అయితే, ఈ డ్రాఫ్ట్ షెడ్యూల్‌కు బీసీసీఐ ఇంకా సమ్మతి తెలపలేదని ఐసీసీ సీనియర్ సభ్యుడు ఒకరు తెలిపారు. ఏడు మ్యాచ్‌లు లాహోర్‌లో, మూడు మ్యాచ్‌లు కరాచీలో, ఐదు మ్యాచ్‌లను రావల్పిండిలో నిర్వహించేలా షెడ్యూల్ రూపొందించారు. కరాచీ, రావ ల్పిండి రెండు సెమీ ఫైనల్స్, లాహోర్ ఫైనల్ మ్యాచ్‌కు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. భద్రతాపరమైన, రవాణా కారణాల దృష్ట్యా భారత్ మ్యాచ్‌లన్నింటినీ లాహోర్‌లోని గడాఫీ స్టేడియంకు పరిమితం చేశారు. భారత్ సెమీ ఫైనల్‌కు క్వాలిఫై అయితే ఆ మ్యాచ్ కూడా అక్కడే నిర్వహిస్తారు. గ్రూప్ ఎలో భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్.. గ్రూప్ బిలో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, అఫ్గానిస్థాన్ ఉన్నట్లు తెలుస్తోంది. ఆటగాళ్ల భద్రత, ఇతర కారణాల వల్ల టీమ్‌ఇండియా చాలాకాలంగా పాక్ పర్యటనకు వెళ్లడం లేదు. భారత జట్టు చివరిసారిగా 2008 ఆసియా కప్ కోసం అక్కడికి వెళ్లింది. గతేడాది ఆసియా కప్ మ్యాచ్‌లను కూడా హైబ్రిడ్ విధానంలో నిర్వహించారు. పాకిస్థాన్‌లో 4 మ్యాచ్‌లు, మిగతా 9 మ్యాచ్‌లు శ్రీలంకలో ఆడేలా షెడ్యూల్ రూపొందించారు. ఈ నేపథ్యంలో ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పాక్‌లో టీమ్‌ఇండియా పర్యటిస్తుందా లేదా అనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. భారత ప్రభుత్వం నుంచి అనుమతి లభిస్తేనే టీమ్‌ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీకి వెళ్తుంది.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com